


# విజయభాను




విశాఖపట్నం, శుక్రవారం 06-08-2021 VIJAYABHANU DAILY * VISAKHAPATNAM సంపుటి : 44 సంచిక : 280 పేజీలు : 8 వెల : 1 రూపాయి

# చెట్ల పెంపకం ఒక యజ్ఞంలా జరగాలి

- రాష్ట్ర విస్తీర్ణంలో 33 శాతం పచ్చదనం ఉండేలా చర్యలు
- ప్రతి ఒక్కరూ చెట్లను పెంచాలని ప్రతిజ్ఞ చేయించిన సీఎం
- జగనన్న పచ్చతోరణం - వనమహోత్సవం కార్యక్రమంలో సీఎం వైఎస్ జగన్







మంగళగిరి: రాష్ట్రంలో చెట్ల పెంపకం ఒక యజ్ఞంలా జరగాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు. గుంటూరు జిల్లా మంగళగిరిలోని ఎయిమ్స్ ఆవరణలో గురువారం 'జగనన్న పచ్చ తోరణం-వన మహోత్సవం' కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మొక్కలు నాటి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ చెట్లను పెంచాలని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, చెట్లను పెంచడం చాలా అవసరమని, చెట్ల పెంపకంతో కాలుష్యం ఉండదని పేర్కొన్నారు. చెట్లు ఉన్న చోటే వర్షాలు ఎక్కువగా పడే అవకాశం ఉంటుందని తెలిపారు.

రాష్ట్ర విస్తీర్ణంలో 33 శాతం పచ్చదనం ఉండేలా చర్యలు చేపడుతున్నామన్నారు. రాష్ట్రాన్ని పచ్చతోరణంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని సీఎం వైఎస్ జగన్ పిలుపునిచ్చారు. సీఎం జగన్ మాట్లాడుతూ

### ఎప్పటికీ జ్ఞాపకం పెట్టుకోవాలి..

చెట్ల పెంపకానికి సంబంధించి రెండు, మూడు చిన్న చిన్న విషయాలు జ్ఞాపకం పెట్టుకుంటే... అవి ఎంత అవసరమో మనకు నిరంతరం తెలుస్తుంది. ఒకటి.. మనం పీల్చే గాలి ఆక్సిజన్. ప్రపంచంలో ఏ జీవి అయినా ఆక్సిజన్‌ను పీల్చుకుని కార్బన్ డై ఆక్సైడ్ వదిలేస్తుంది. ఒక్క చెట్టు మాత్రమే పగటి పూట కార్బన్ డై ఆక్సైడ్ తీసుకుని ఆక్సిజన్‌ను

తరువాయి 2లో..

### తీరిన కల...

# జయహో హాకీ ఇండియా..

## 41 ఏళ్ల తర్వాత పతకం



వార్త 8లో...

# ఆగస్టు 5.. చరిత్రలో నిలిచిపోయే రోజు

### ప్రధాని నరేంద్ర మోదీ

దిల్లీ: ఆగస్టు 5ను దేశ చరిత్రలో నిలిచిపోయే రోజుగా ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఇదే రోజున.. రెండేళ్ల క్రితం జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక హోదా కల్పిస్తున్న అధికరణం 370 రద్దు, గతేడాది అయోధ్యలో రామ మందిర నిర్మాణానికి భూమి పూజ చేసినట్లు ఆయన గుర్తు చేశారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ అన్న యోజన పథకం లబ్ధిదారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గురువారం

తరువాయి 2లో..



### పులిచింతల ప్రాజెక్టులో

# ఊడిపోయిన గేటు



గుంటూరు: పులిచింతల ప్రాజెక్టులో ప్రమాదవశాత్తు గేటు ఊడిపోయింది. నీటిని విడుదల చేసే క్రమంలో 16వ నంబర్ గేటు ఊడిపోవడంతో ప్రకాశం బ్యారేజీకి నీరు వెళ్తోంది. 1,65,763 క్యూసెక్కుల మేర నీరు దిగువకు వెళ్తున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. ఇప్పటికే పులిచింతల ప్రాజెక్టులో గరిష్ఠస్థాయిలో నీరు నిల్వ ఉంది. నీరు ఎక్కువగా ఉండటంతో కొత్త గేటు అమర్చడం సాధ్యంకాదు. అయితే దానికి

తరువాయి 2లో..



# విరివిగా మొక్కలు నాటుదాం...
# వాటి సంరక్షణ స్వీకరిద్దాం ...

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటుదాం ... పచ్చని పుడమిని భావితరాలకు అందిద్దాం ...
రాష్ట్ర పర్యాటక శాఖా మంత్రి ముత్తం శెట్టి శ్రీనివాసరావు




విశాఖపట్నం : జిల్లాలో విరివిగా మొక్కలు నాటి జగనన్న పచ్చతోరణాన్ని జిల్లాలో ప్రతిభించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర పర్యాట , కల్చరల్ శాఖా మాత్యులు ముత్తం శెట్టి శ్రీనివాసరావు పిలుపు నిచ్చారు. 72వ వనమహోత్సవ కార్యక్రమం సందర్భంగా గురువారం ,కొమ్మాదిలో గల ఎ .యు టీచర్సు లేవుట్

తరువాయి 2 లో..

# సిల్వర్ మెడల్‌తో సరిపెట్టుకున్న రెజ్లర్ రవి దహియా



టోక్యో: ఒలింపిక్స్ రెజ్లింగ్‌లో ఇండియన్ రెజ్లర్ రవికుమార్ దహియా సిల్వర్ మెడల్ సాధించాడు. గురువారం 57 కేజీల విభాగంలో జరిగిన ఫైనల్లో రష్యన్ ఒలింపిక్ కమిటీకి చెందిన రెజ్లర్ జవుర్ ఉగుయెవ్ చేతిలో రవి 4-7 తేడాతో ఓడిపోయాడు. దీంతో ఒలింపిక్స్ రెజ్లింగ్‌లో సిల్వర్ గెలిచిన రెండో ఇండియన్ రెజ్లర్‌గా అతడు నిలిచాడు. గతంలో 2012

తరువాయి 2లో..




# గీతం ఛాన్సలర్‌గా యుజిసి మాజీ ఛైర్మన్ చౌహాన్

విశాఖపట్నం : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం నూతన ఛాన్సలర్‌గా ప్రముఖ బయోటెక్నాలజీ మరియు జన్యు శాస్త్రవేత్త, యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ (యుజిసి) మాజీ ఛైర్మన్ డాక్టర్ వీరేంద్ర సింగ్ చౌహన్ నియమితులయ్యారు. ఇప్పటి వరకు గీతం ఛాన్సలర్‌గా వ్యవహరించిన ప్రొఫెసర్ కోనేరు రామకృష్ణారావు స్థానంలో నూతన ఛాన్సలర్ డాక్టర్ వి.ఎస్.చౌహన్ త్వరలో బాధ్యతలు స్వీకరించనున్నారు.

ఐక్యరాజ్యసమితిలోని జెనిటిక్ ఇంజనీరింగ్ మరియు బయోటెక్నాలజీ అంతర్జాతీయ పరిశోధన కేంద్రంలో సీనియర్ శాస్త్రవేత్తగా వ్యవహరించిన డాక్టర్ వి.ఎస్.చౌహన్ మలేరియా వేక్సిన్ అభివృద్ధి చేయడంలో కీలక పాత్ర పోషించారు. ఆయన సేవలకు గుర్తింపుగా 2012 సంవత్సరంలో భారత ప్రభుత్వం పద్మశ్రీ అవార్డుతో గౌరవించింది. ఢిల్లీ



విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థి అయిన డాక్టర్ వి.ఎస్.చౌహన్ ఐఐటి కాన్పూర్‌లో కొంత కాలం అధ్యాపకులుగా పనిచేశారు. నేషనల్ ఎసెస్‌మెంట్ అండ్ అక్రిడిటేషన్ (నాక్) ఎక్సిక్యూటివ్ ఛైర్మన్‌గా ఆరు సంవత్సరాలు పాటు సేవలందించారు. యుజిసి ఛైర్మన్‌గా ఏడాది పాటు (2017-18) వ్యవహరించిన డాక్టర్ చౌహన్ దేశంలో మహిళా సాధికారికతకు ఉన్నత విద్య ద్వారా కృషి చేశారు. కాగా గీతం అధ్యక్షుడు ఎమ్. శ్రీభరత్ ఢిల్లీలోని డాక్టర్ వి.ఎస్.చౌహన్ స్వగృహానికి గురువారం న వెళ్ళి నియామకపు పత్రాలను అందజేసి సన్మానించారు.

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం లక్ష్యాలను చేరుకోవడంలో డాక్టర్ చౌహన్ అంతర్జాతీయ అనుభవం ఉపయోగపడగలదన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

# స్వచ్ఛతకు మారుపేరు శ్రీకాకుళం కావాలి

**- శాసనసభ్యులు ధర్మాన ప్రసాదరావు -**



శ్రీకాకుళం : స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా నగరంలోని పరిసరాలను పరిశుభ్రం చేసుకోవడం ద్వారా శ్రీకాకుళం స్వచ్ఛతకు మారుపేరు కావాలని శాసనసభ్యులు ధర్మాన ప్రసాదరావు ఆకాంక్షించారు. స్థానిక ఏ.పి.హెచ్.బి.కాలనీలో గల కార్గిల్ పార్క్ వద్ద పరిశుభ్రత, మొక్కలు నాటే కార్యక్రమం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి శాసనసభ్యులు ముఖ్యఅతిథిగా పాల్గొని మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలను నాటడంతోనే పని అయిపోలేదని, దానిని సంరక్షించుకోవలసిన బాధ్యత కూడా మనపై ఉందని అన్నారు. నేడు ఎవరి ఇంటి ముందు మొక్కలు నాటారో, ఆ ఇంటి యజమానులే వాటి సంరక్షణ బాద్యతలను తీసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం కాలనీలోని ప్రతీ ఇంటికీ వాలంటీర్ ద్వారా తడి చెత్త, పొడిచెత్త, కాలుష్య చెత్త వేరు వేరుగా వేయుటకు 3 ప్లాస్టిక్ డస్ట్ బిన్లను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్లీన్ ఆంధ్రప్రదేశ్... క్లీన్ శ్రీకాకుళం కార్యక్రమం మొట్ట మొదటిగా కార్గిల్ పార్క్ వద్ద ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. ఈ కాలనీలో విశ్రాంతి ఉద్యోగులు, కాలనీ అసోసియేషన్, మంచి రోడ్లు, పార్కులు మంచి నాయకత్వం కలిగిన వారు ఉన్నారని, ఆదర్శకాలనీగా ఈ కాలనీ ఉంటుందని ప్రగాఢంగా నమ్మి పైలట్ ప్రాజెక్టా ఎంచుకోవడం జరిగిందని తెలిపారు. గతంలో చెత్త వేయడానికి ఎక్కడా స్థలం లేని పరిస్థితుల్లో సింగుపురం వద్ద సుమారు 25 ఎకరాలలో డంపింగ్ యార్డ్ కొరకు తీసుకోవడం జరిగిందని, ఇపుడు అక్కడ కూడా చెత్త వేయడానికి స్థలం లేని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. అందువలన పాత పద్ధతిని విడనాడి కొత్త పద్ధతిని అనుసరించాలని, అందులో భాగంగా ఈ డస్ట్ బిన్ల పద్ధతిని అనుసరిస్తున్నట్లు చెప్పారు. ఈ విషయమై మొదటగా వార్డు వాలంటీర్ అవగాహన కల్పించుకుని అనంతరం వారి పరిధిలో గల గృహాల మహిళకు అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. ప్రతీ రోజూ ఇంటి ముందరికి వచ్చే చెత్త కలెక్షన్ చేసేవారికి అవమానకర పద్ధతిలో చూడరాదని, అటువంటి వారు లేకపోతే మనం రోగాల పాలు కాక తప్పదని హెచ్చరించారు. అందువలన వాళ్ళని గౌరవించాలని, తద్వారా చెత్త రహిత శ్రీకాకుళంగా తీర్చిదిద్దు కుందాం అని అన్నారు. మరలా త్వరలో ఈ కాలనీకి వస్తానని, ఇపుడు నాటిన మొక్కలు, చెత్తపై పరిశీలన చేస్తానని తెలిపారు.

పందులు, కుక్కలు, ఆవులు గురించి కాలనీవాసులు ఫిర్యాదు చేయడం జరిగిందని, ఈ ఫిర్యాదుపై కమీషనర్ స్పందించి పందులను వాటి యాజమాన్యాలకు తెలియజేయడం జరిగిందన్నారు. అప్పటికి వారినుండి స్పందన రాకపోతే తగు చర్యలు తప్పవని హెచ్చరించారు. వీధి కుక్కలకు సంబంధించి కుటుంబనియంత్రణ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, ఆవులు రోడ్లపై తిరిగితే తొలిసారికి రూ.2500/-లు, రెండవసారి రూ.5000/-లు జరిమానాగా నిర్ణయించడం జరిగిందని, ఇకపై ఇలాంటి ఇబ్బందులు పునరావృతం కావని హామీ ఇచ్చారు. నగరపాలక సంస్థ కమీషనర్ చల్లా ఓబులేసు మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేస్తున్న పాజెక్టులలో క్లీన్ ఆంధ్రప్రదేశ్ (క్లాప్) ఒకటని అన్నారు. అందులో భాగంగా స్వచ్ఛతకు మారుపేరుగా శ్రీకాకుళంను తీర్చిదిద్దేందుకు విశేష కృషిచేస్తున్నట్లు చెప్పారు. క్లీన్ శ్రీకాకుళంలో భాగంగా ప్రతీ ఇంటికి 3 రకాల ప్లాస్టిక్ డస్ట్ బిన్లు అందజేయడం జరిగిందని, డస్ట్ బిన్లను ఉపయోగించుకునే విధానం గురించి ఆయన మహిళలకు వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాలిటీలు ,కార్పొరేషన్లలో పాత పద్ధతిలో చెత్త కలెక్షన్ మార్పు కోసం కొత్త పద్ధతిని అనుసరించే విధానంలో భాగమే ఈ డస్ట్ బిన్ ల పంపిణి అని అన్నారు.

# విరివిగా మొక్కలు నాటుదాం... వాటి సంరక్షణ స్వీకరిద్దాం ...



నందు సోషల్ ఫారెస్ట్రీ ఆద్వర్యంలో మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 2కోట్లకు పైబడి మ్మొక్కలు నాటాలని లక్ష్యంగా నిర్ణయించుకొన్నట్లు గా చెప్పారు. ప్రతి ఒక్కరూ కనీసం 10 మొక్కలు నాటాలని , అంతే కాక నాటిన మొక్కలను సంరక్షంచే భాద్యతను కూడా తీసుకోవాలని అన్నారు. విశాఖ సిటి పరిధిలలో 8 జోన్లలో సిటి పరిధిలో ఉన్న జోన్ లో కాంక్రీట్ జంగిల్ గా మారిందని, మధురవాడ, పెందుర్తి తదితర జోన్ లలో ప్రభుత్వ భూములు విరివిగా మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. రాష్ట్ర అభివృద్ధితో పాటు మొక్కలను కూడా నాటేందుకు ప్రాధ్యాన్యత ఇవ్వాలన్నారు. నెలకు ఒక రోజుయిన జిల్లా అధికార యంత్రాంగం మొక్కలు నాటేందుకు మరియు సంరక్షించేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ని కోరారు. కొమ్మాదిలో సుమారు 26 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉందని దానిని ప్రవేట్ వ్యక్తులు నుండి సంరక్షించాలని జిల్లా కలెక్టర్ ని కోరారు. జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లిఖార్జున మాట్లాడుతూ వనమహోత్సవ స్పూర్తిని అర్ధమయ్యే విదంగా తెలియ చెప్పవలసిన అవసరం ఉందన్నారు. చెట్టు కొట్టడం తగ్గించి మొక్కలు నాటడం పెంచాలన్నారు. తరవాత తరం వారి కోసం 2.77 కోట్ల మొక్కలు జిల్లా అంతట నాటాలన్నారు. కన్స్ ర్ వేటర్ ఆఫ్ ఫారెస్ట్ పి.రామమోహన్ రావు, మాట్లాడుతూ జిల్లాలో 42 శాతం అటవీ భూములున్నాయని, ఖాళీగా ప్రభుత్వ స్థలాలలో హెచ్ పి సి ఎల్, ఐ ఒ బీ, ఎన్ టి పి సి తదితర సంస్థల సహకారంతో మొక్కలు నాటేందుకు చర్యలు పడుతున్నట్లు తెలిపారు.

వి ఎం ఆర్ డి ఎ చైర్ పర్సన్ అక్కరమాని విజయనిర్మల మాట్లాడుతూ గత సంవత్సరం ఆంధ్రా యానివర్సిటీలో వనమహోత్సవ కార్యక్రమం ప్రారంభించామని ఈ రోజు 6వ వార్డుల నిర్వాహితులు ఆనందదాయకమన్నారు. గత సంవత్సరంలో నాటిన మొక్కలు పెద్ద చెట్లు గా సంరక్షించినందుకు ఆంధ్రాయూనివర్సిటి వారికి దన్యవాదములు తెలిపారు. నగర 6వ వార్డు కార్పొరేటర్ మరియు జి.వి.ఎం .సి చీఫ్ విప్ ముత్తం శెట్టి ప్రియాంక మాట్లాడుతూ జిల్లాలో 6వ వార్డును మోడల్ వార్డుగా అభివృద్ధి చేయడం తో పాటు మొక్కలు నాటేందుకు కూడా ప్రాధాన్యత ఇస్తున్నారు. చీఫ్ కన్సర్వేటర్ పి రామ్ మోహన్, డివిషనల్ ఫారెస్ట్ ఆఫీసర్ అనంత శంకర్, విశాఖ జూ క్యూరేటర్ నందిని సలారియా, జోనల్ కమిషనర్ రాము, అవంతి కళాశాల డైరెక్టర్ శ్రావణ్ కుమార్, వైసీపీ 6 వార్డ్ బొట్టా అప్పలరాజు, గాదె రోశిరెడ్డి, పోతిన హనుమంతురావు, పోతిన ప్రసాద్, పోతిన ఎల్లాజీ, మంచు లోహిత్, సంజీవ్ యాదవ్, అటవీశాఖ సిబ్బంది తదితరులు పాల్గున్నారు.

అనంతరం సింహాచలం డిపో ఆధ్వర్యంలో అమరావతి నగర్ నుండి సింహాచలం, సబ్బవరం అలాగే మారికవలస నుండి సింహాచలం, సబ్బవరం రూట్లు మీదగా కొత్తగా ఏర్పాటు చేసిన 4 ఆర్టిసి బస్సు సర్వీసులను మంత్రి అవంతి పచ్చ జండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డెప్యూటీ సిఎంఈ అప్పలనాయుడు, డిపో మేనేజర్ పి బి ఎం కే రాజు సిబ్బంది పాల్గున్నారు .

ఈ కార్యక్రమంలో శాసన సభ్యులు వాసుపల్లి గణేష్, తిప్పల నాగిరెడ్డి తదితరులు ప్రసంగించారు . అంతకు ముందు మంత్రి ముత్తం శెట్టి శ్రీనివాస్ , జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లిఖార్చున , వి ఎం ఆర్ డి ఎ చైర్ పర్సన్ అక్కరమాని విజయనిర్మల, జి.వి.ఎం.సి చీఫ్ విప్ ముత్తం శెట్టి ప్రియాంక ప్రాంగణంలో మొక్కలు నాటి జ్యోతి ప్రజ్వలన గావించారు. తదుపరి అధికారులు, అనదికారులతో వనమహోత్సవం కార్యక్రమం పై ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం అధికారులకు మెమెంటోలుతో సత్కరించారు. అదే విదంగా నాలుగు ఆర్ టి సి బస్సులను అమరావతి కాలనీ నుండి సింహాచలం వరకు మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు, చిన్నారులు, అనదికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# నిర్భంధ మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలి



శ్రీకాకుళం : నిర్భంధ మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని రాష్ట్ర శాసన సభ స్పీకర్ తమ్మినేని సీతారాం పిలుపునిచ్చారు. జగనన్న పచ్చ తోరణం - వనమహోత్సవ కార్యక్రమం గురు వారం పాలిటెక్నిక్ కళాశాలలో జరిగింది. శాసన సభ స్పీకర్ ముఖ్య అతిథిగా హాజరై మొక్కలను నాటారు. విద్యార్థి దశ నుంచే మొక్కలు నాటుతున్నాం అని అయితే కొంత అవగాహన లోపం కారణంగా పచ్చదనం అనుకున్న స్థాయిలో సాగడం లేదని అన్నారు. చెట్లు లేకపోతే ఆరోగ్యం దెబ్బతింటుందని, కాలుష్యం పెరుగుతోందని అన్నారు. సమాజమే మొక్కలు పెంచాలనీ పిలుపునిచ్చారు. చెట్లు నరుకుతున్నామని, అటవీ శాఖతోపాటు ప్రజలు సంరక్షణకు ముందుకు రావాలని కోరారు. మొక్కలు నాటేందుకు, బ్రతికించేందుకు బాధ్యులను చేయాలని ఆయన అన్నారు. సహజంగా లభించే ఆక్సిజన్ మొక్కల నుండి వస్తుందని గ్రహించాలని ఆయన సూచించారు. ఇంటి నిర్మాణానికి అనుమతులు ఇచ్చేటపుడు మొక్కలు నాటేందుకు విధిగా నిబంధనలు పెట్టాలని ఆయన తెలిపారు. స్వయం సహాయక సంఘాల సభ్యులకు శిక్షణా కార్యక్రమాలను అందించాలని చెప్పారు. మొక్కలు నాటడం ఒక ఉద్యమ రూపంలో రావాలని కోరారు. యువజన, విద్యార్థులు, మహిళా సంఘాలు తదితర సంఘాలను భాగస్వాములను చేయాలని ఆయన అన్నారు. రాష్ట్రంలో 75 లక్షల ఎకరాల్లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించుటకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది అని తెలిపారు. మొక్కలు నాటే కార్ర్యమాన్ని చేపట్టామని ఆయన చెప్పారు. నిర్భంద మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని ఆయన సూచించారు. ప్రతి సంస్థలో మొక్కలు నాటాలని అన్నారు. జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ మాట్లాడుతూ మొక్కలు ఎన్ని నాటినా తక్కువేనని అన్నారు. నిరంతర ప్రక్రియగా మొక్కలు నాటేందుకు దృష్టి సారించాలని సూచించారు. జిల్లాలో 11 శాతం మాత్రమే అటవీ ప్రాంతం ఉందని పేర్కొన్నారు. జిల్లా, మండల, పంచాయతీలలో పాటు మనకు ఉన్న విస్తీర్ణంలో 33 శాతం పచ్చదనం ఉండాలని ఆయన చెప్పారు. జిల్లాలో వన మహోత్సవం - జగనన్న పచ్చ తోరణం కార్యక్రమంలో 58 లక్షలు మొక్కలు నాటేందుకు చర్యలు చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు. ఎచ్చర్ల శాసన సభ్యులు గొర్లే కిరణ్ కుమార్ మాట్లాడుతూ మొక్కలు నాటడమే కాకుండా సంరక్షణ చేపట్టాలన్నారు. వాయు కాలుష్య నివారణకు మొక్కలు ఎంతో ఉపయోగం అన్నారు.

పాతపట్నం శాసన సభ్యులు రెడ్డి శాంతి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని అన్నారు. పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటడం అవసరమని పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటాలని రాష్ట్ర శాసన సభ స్పీకర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ స్క్వాడ్ డిఎఫ్ఓ సోమశేఖర్, రేంజ్ అధికారులు జె.సింధు, పి.లక్ష్మి నర్సు, డిప్యూటీ రేంజర్ కే. జగదీశ్వర రావు, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డా.జి. రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

**మొదటి పేజీ తరువాయి**

# ఆగస్టు 5.. చరిత్రలో నిలిచిపోయే రోజు

ఆయన ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం రామ మందిర నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నట్టు తెలిపారు. మరోవైపు టోక్యో ఒలింపిక్స్‌లో హాకీ పురుషుల జట్టు కాంస్య పతకం సాధించి 41 ఏళ్ల నిరీక్షణకు తెరదించిన రోజు కూడా ఇదే కావడాన్ని మోదీ విశేషంగా చెప్పుకొచ్చారు. ఒలింపిక్స్‌లో భారత క్రీడాకారుల ప్రదర్శనను ఆయన కొనియాడారు. ఒలింపిక్స్ పతకాల ద్వారా ప్రపంచవ్యాప్తంగా మన దేశానికి సరికొత్త గుర్తింపు లభిస్తోందన్నారు. భారత యువత ముందుకు సాగిపోతోందని, దేశం పురోగతి సాధిస్తోందనడానికి ఇదే నిదర్శనమని మోదీ ఉద్ఘాటించారు. పార్లమెంటులో ప్రతిపక్షాల తీరుపై మోదీ మండిపట్టారు. దేశం సరికొత్త రికార్డులు సృష్టిస్తున్న సమయంలో, దిల్లీలో కొంతమంది పార్లమెంటు కార్యకలాపాలను అడ్డుకోవడానికి ప్రయత్నిస్తున్నారంటూ విమర్శించారు. అయితే వారి స్వార్థపూరిత రాజకీయాలతో దేశ పురోగతిని అడ్డుకోలేరని వ్యాఖ్యానించారు. కొన్నేళ్లుగా ఉత్తర్‌ప్రదేశ్‌ను రాజకీయ కోణంలోనే చూస్తున్నారని పేర్కొన్నారు. దేశాభివృద్ధిలో రాష్ట్రం కీలక పాత్ర పోషిస్తున్న అంశాన్ని గత పాలకులు విస్మరించారని వెల్లడించారు. అయితే కొన్నేళ్లుగా మాత్రమే రాష్ట్రం అభివృద్ధి బాట పట్టిందని ఉద్ఘాటించారు. వచ్చే దీపావళి వరకు పేదలకు ఉచిత రేషన్ సదుపాయం కొనసాగుతుందని మోదీ తెలిపారు. కొవిడ్ వ్యాక్సినేషన్‌పై వదంతులను విశ్వసించొద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వ్యాక్సిన్ తీసుకునేందుకు మరింత మందిని ప్రోత్సహించాలని కోరారు.

# సిల్వర్ మెడల్‌తో సరిపెట్టుకున్న రెజ్లర్ రవి దహియా

ఒలింపిక్స్‌లో సుశీల్‌కుమార్ రెజ్లింగ్‌లో సిల్వర్ సాధించిన విషయం తెలిసిందే. ఏమాత్రం అంచనాలు లేకుండా తొలిసారి ఒలింపిక్స్ బరిలోకి దిగిన రవి దహియా ఏకంగా ఫైనల్ చేరి ఆశ్చర్య పరిచిన విషయం తెలిసిందే. రష్యన్ ఒలింపిక్ కమిటీకి చెందిన జవుర్ ఉగుయెవ్ 57 కిలోల కేటగిరీలో డిఫెండింగ్ వరల్డ్ చాంపియన్. గతేడాది డిసెంబర్‌లో బెల్‌గ్రేడ్‌లో జరిగిన వరల్డ్‌కప్‌లో గెలిచాడు. తొలిసారి ఒలింపిక్స్ బరిలో దిగాడు. గత 15 టోర్నమెంట్‌లలో అతడు 14 మెడల్స్ గెలిచాడు. అందులో 12 గోల్డ్ మెడల్స్ ఉండటం విశేషం. 2020 వరల్డ్‌కప్‌లో ప్రత్యర్థులపై 45-1 స్కోరుతో తిరుగులేని ఆధిపత్యం ప్రదర్శించాడు. రవి దహియా ఇతనితో 2019 వరల్డ్ రెజ్లింగ్ చాంపియన్‌షిప్స్‌లో ఆడి ఓడిపోయాడు. దహియాపై 6-4తో గెలిచాడు. ఆ టోర్నీలో రవి బ్రాంజ్ మెడల్ గెలిచాడు.

# పులిచింతల ప్రాజెక్టులో ఊడిపోయిన గేటు

ప్రత్యామ్నాయంగా స్టాప్‌లాక్ పరిజ్ఞానంతో తాత్కాలికంగా నీటిని అడ్డుకట్ట వేసేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. మరోవైపు ఏపీ జలవనరుల శాఖ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్ పులిచింతల ప్రాజెక్టు వద్దకు వచ్చి పరిశీలించారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై అధికారులతో ఆయన చర్చించారు. పోలవరం నుంచి నిపుణులను పిలిపించామని, రేపటిలోగా ఊడిపడిన గేటును తిరిగి బిగిస్తామని చెప్పారు. ప్రాజెక్టు నుంచి భారీగా నీటిని విడుదల చేసిన దృష్ట్యా అధికారులను అప్రమత్తం చేశామన్నారు. ప్రాజెక్టులో 10 టీఎంసీల నీరు తగ్గితే గేట్ మరమ్మతులు చేసే అవకాశం ఉందని ప్రాజెక్టు డైరెక్టర్ తెలిపారు. అలానే పులిచింతల ప్రాజెక్ట్ నుంచి ఔట్‌ఫ్లో ఎక్కువగా ఉన్నందువల్ల తీర ప్రాంత ప్రజలు వాగులు, కాలువలు దాటవద్దని గుంటూరు కలెక్టర్ సూచించారు. ఈ మేరకు ముంపు ప్రాంత అధికారులను అప్రమత్తం చేసినట్లు కలెక్టర్ తెలిపారు.

# చెట్ల పెంపకం ఒక యజ్ఞంలా జరగాలి




వదులుతుంది. అంటే ఒక చెట్టు ఉంటే ప్యూర్‌గా ఉన్న ఆక్సిజన్ లెవెల్స్ మెరుగ్గా ఉంటాయన్నది ఎప్పటికీ జ్ఞాపకం పెట్టుకోవాల్సిన అంశం. రెండో అంశం.. చెట్లు ఉన్న చోట మాత్రమే మంచి వర్షాలు కూడా కురిసే పరిస్థితి ఉంటుంది. మనం పదో తరగతి చదువుల్లో, పరీక్షలు రాసేటప్పుడు తెలుసుకున్న విషయాలివి. ఆస్మోసిస్ అని, ట్రాన్సిపరేషన్, గటేషన్ అని రకరకాలు సిద్ధాంతాలు అన్నీ చదివాం. చెట్లు వలన వర్షం ఎలా ప్రభావితం అవుతుంది, ఎక్కువ వర్షాలు పడే అవకాశాలు ఎందుకుంటాయి అనే ఈ రెండు విషయాలును జ్ఞాపకం ఉంచుకోవాలి. చెట్లు వలన మనకు జరిగే మంచిని మనం జ్ఞాపకం పెట్టుకుంటే, చెట్లను పెంచాల్సిన అవసరం ఎప్పుడూ కనిపిస్తుంది.

**చెట్ల పెంపకం-ఒక యజ్ఞం**

రాష్ట్రంలో చెట్ల పెంపకం ఒక యజ్ఞంలా జరగాలి. రాష్ట్రంలో ఈరోజు 23 శాతం మాత్రమే ఉన్న అటవీ విస్తీర్ణాన్ని 33 శాతం పెంచే దిశగా అందరం ప్రయత్నం చేయాలి. మనందరం కలిసి చెట్లను నాటి, వాటిని సంరక్షించేందుకు అందరం కలిసి ప్రతిజ్ఞ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఇక్కడ మనం, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రతి అక్క, ప్రతి చెల్లెమ్మ, ప్రతి సోదరుడు, స్నేహితుడు, ప్రతి అవ్వా, తాత తమ మనసులో ఈ ప్రతిజ్ఞ చేయాలి. చెట్లకు తోడుగా అందరం కలిసికట్టుగా ఉండి అడుగులు వేస్తే.. .మన రాష్ట్రంలో చెట్లు ఎక్కువగా పెరిగే అవకాశం ఉంటుంది. ఇది జరగాలని కోరుకుంటున్నాను. ఈ రోజు దాదాపు 5 కోట్ల మొక్కలను నాటడానికి అటవీశాఖను పురమాయిస్తూ... ప్రతిజ్ఞతో ఈ పనికి పూనుకోవాలని అందరినీ కోరుతున్నాను. అందరినీ ప్రతిజ్ఞ చేయడానికి ముందుకు రావాలని కోరుతున్నాను.

**సభలో ప్రతిజ్ఞ చేయించిన సీఎం**

ఆకుపచ్చని ఆశయాలతో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి తోడ్పడతానని, పచ్చని చెట్టే ప్రగతికి సోపాన మార్గమని గుర్తెరిగి, ప్రకృతిలోని సమతుల్య స్థితి అవసరాన్ని గుర్తిస్తూ... ప్రతి నీటి బొట్టునూ సద్వినియోగపరుస్తానని, చెట్ల ఆవశ్యకత పట్ల అవగాహన పెంచుతూ వనాలను నరకనని, నరకనివ్వనని, విరివిగా మొక్కలు నాటుతానని మన ఊరూరా, వాడవాడా, ఇంటా బయటా, అన్ని చోట్ల మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణ బాధ్యతను కూడా స్వీకరించి ఆంధ్రప్రదేశ్‌ను పచ్చని తోరణంగా తీర్చిదిద్దేందుకు ప్రతిజ్ఞ చేస్తున్నాను. మనసా, వాచా, కర్మణా అందరం దీనికి కట్టుబడి ఉండి ఈ చెట్లకు మానవజాతి తోడుగా ఉండాలని కోరుకుంటూ, మరొక్కసారి విజ్ఞప్తి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను అని సీఎం వైఎస్.జగన్ తన ప్రసంగం ముగించారు. ఈ కార్యక్రమంలో అటవీ, పర్యావరణశాఖ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, గృహనిర్మాణశాఖ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు, హోంశాఖ మంత్రి మేకతోటి సుచరిత, మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి, ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయకర్త తలశిల రఘురాం, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

పచ్చని చెట్లే ప్రగతికి మెట్లు: ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి

రాష్ట్రంలో పచ్చదనం పూర్తిగా విస్తరించాలని, మొక్కలు నాటడమే కాదు, నాటిన ప్రతీ మొక్క కూడా వృక్షంలా తయారయ్యేందుకు అందరూ కృషిచేయాలని మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి అన్నారు. పచ్చని చెట్లే ప్రగతికి మెట్లు అనే నినాదాన్ని ముందుకు తీసుకెళ్లేలా మనం రాష్ట్రంలో ప్రతీ రోజూ వీలైనంత మేరకు మొక్కలు నాటాలన్నారు. వాతావరణ సమతుల్యం, వాతావరణ కాలుష్యం తగ్గడానికి, ఆక్సీజన్ అవసరం కూడా తెలుసుకున్నాం. కాబట్టి, మొక్కలు, వృక్షాలు అనేది మానవ జీవితంలో ఒక ముఖ్యమైన భాగంగా మనం తలంచి మొక్కలు విరివిగా పెంచాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఘనంగా జగనన్న పచ్చతోరణం



పాడేరు : పాడేరు డివిజన్ లోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో మొక్కలు నాటాలని పాడేరు ఎమ్మెల్యే కె భాగ్యలక్ష్మి తెలిపారు. గురువారం కుమ్మరిపుట్టు ఏపీఆర్ పాఠశాలలో 72వ వనమహోత్సవం మరియు జగనన్న పచ్చ తోరణం కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర మంతా పచ్చగా ఉండాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వై యస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్య ఉద్దేశమని ఆమె తెలిపారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని పరిశుభ్రంగా చూసుకోవాలని అన్నారు. నాటిన మొక్కల్ని చూసుకొనే బాధ్యత ప్రజాలదేనని ఆమె తెలిపారు. చెట్ల యొక్క అవశ్యకత గురించి ప్రజలకు తెలియ జేయవలసిన బాధ్యత ప్రతి అధికారిపై ఉందని ఆమె ఈ సందర్భంగా తెలిపారు.మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణ బాధ్యత కూడా మనపై ఉంటుందని అన్నారు.ఈ కార్య క్రమంలో పాల్గొన్న పాడేరు సబ్ కలెక్టర్ అభిషేక్ మాట్లాడుతూ మొక్కలు పెంచడం మన అందరి బాధ్యత అని అన్నారు. డిఎఫ్ఓ కె.వినోద్ కుమార్ మాట్లాడుతూ పాడేరు డివిజన్ లో మండలలో ఈ రోజు వనమహోత్సవం కార్యక్రమం జరుగుతుంది అన్నారు.అనంతరం ఎమ్మెల్యే, సబ్ కలెక్టర్, డి ఎఫ్ ఓ కలసి ఏపీ ఆర్ పాఠశాల లో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో పాడేరు సర్పంచ్ కె ఉషారాణి,చింతలవీధి సర్పంచ్ సీతమ్మ పాడేరు రేంజ్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.

# వేములపూడిలో తల్లి పాల వారోత్సవాలు

## అవగాహన కార్యక్రమం లో పాల్గొన్న సీడీపీఓ, సూపర్వైజర్, నాయకులు





విశాఖపట్నం జిల్లా (నర్సీపట్నం) : ప్రాజెక్ట్ పరిదిలో వేములపూడి లో తల్లి పాల వారోత్సవాలు లో బాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆశాజ్యోతి,ఆయా తదితరులు పాల్గొన్నారు. మున్సిపాల్టీలో శారద నాగర్ అంగన్వాడీ కేంద్రం లో తల్లి పాలు వారోత్సవాలు నిర్వహించడం జరిగింది. తల్లి పాలు వారోత్సవాలు భాగంగా సీడీపీఓ జి.వి. రమణి, డాక్టర్ దనుజయరావు, కౌన్సిలరు, శ్రీనివాసరావు, జగదేశ్వరి, హెచ్.వి.ఉమామహేశ్వర, ఏ.ఎన్.ఎమ్.ఆశ, ఎంస్కె సూపర్వైజర్స్ విజయ తో పాటు పెద్దలు, అంగన్వాడీ వర్కర్స్ పాల్గొన్నారు. దీనిలో భాగంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది.

## స్వామివారిని దర్శించుకున్న

# హైకోర్టు న్యాయమూర్తి రాయ్ ఆలయంలో అభివృద్ధిపై ప్రశంసలు





సింహాచలం: సింహాద్రినాథుణ్ణి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సీహెచ్ మానవేంద్రనాథ్ రాయ్ దర్శించుకున్నారు. ఆయనతోపాటు ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి హరిహరనాథ్ శర్మ, సీనియర్ సివిల్ జడ్జి ఎం. శ్రీహరి ఉన్నారు.వారికి దేవస్థానం ఈఓ సూర్యకళ, ఏఈఓ రాఘవ కుమార్ ప్రొటోకాల్ ప్రకారం స్వాగతంపలికి వేద ఆశీర్వాదం అందించారు. వేద పండితులు ఆశీస్సులు అందించారు. అనంతరం కళ్యాణ మండపంను దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మానవేంద్రనాథ్ రాయ్ ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై ప్రశంసల జల్లు కురిపించారు. ఈఓ చక్కగా పనిచేస్తున్నారని మహిళ ఈఓగా ఉండటం వల్ల ఆలయ సుందరీకరణ అద్భుతంగా ఉందన్నారు. గతంలో ఆలయం, కళ్యాణ మండపానికి ఇప్పటికీ చాలా తేడా కనిపిస్తోందన్నారు. ఆలయం బయట లైట్లను సైతం జస్టిస్ పరిశీలించి ఇదే విధంగా శ్రీవరాహలక్ష్మీనృసింహస్వామి ఆలయాన్ని అభివృద్ధిబాటలో తీసుకెళ్లాలని ఈఓ సూర్యకళను ఆయన కోరారు శిల్పాలను శుభ్రంచేసిన తీరు నభూతో అన్నట్లుందని రాయ్ అభిప్రాయపడ్డారు. భవిష్యత్ లో చేపట్టబోయే పలు అభివృద్ధి కార్యక్రమాలను జస్టిస్ తో పంచుకున్నారు ఈఓ కరోనా నేపథ్యంలో కొన్ని ఆర్థిక కష్టాలు వచ్చినా అవి తాత్కాలికమేనని... డోనార్ల సాయంతో ముందుకెళ్తున్నామని ఆమె చెప్పారు.

## తల్లి పాలు వారోత్సవాలలో భాగంగా

# గర్భిణీలకు, బాలింతలకు, అవగాహన సదస్సు



భీమునిపట్నం : తల్లి పాలు వారోత్స వాలలో బాగంగా గురువారం భీమిలి ప్రభుత్వ ఆసుపత్రి ఆధ్వర్యంలో గర్భిణీలకు బాలింతలకు అవగాహన సదస్సు నిర్వహించారు. తల్లి పాలు ప్రాముఖ్యత చాటి చెప్పేందుకు ఐసిడిఎస్ఎస్ ఆధ్వర్యంలో వారోత్సవాలను ఈ నెల ఒకటి నుండి ఏడు వరకు కోవిడ్ 19 నేపద్యంలో టేబ్లెట్ ద్వారా నిర్వహించ నున్నామని .బిడ్డ పుట్టిన గంట లోపు నుంచి అరు నెలల వరకు తల్లి పాలు తప్ప మరేమీ ఇవ్వ కూడదని తల్లి పాలు తేలికగా జీర్ణ మవుతాయని చాలా రకాల రోగాల నుండి బిడ్డని కాపాడుతాయని బిడ్డ మానసిక శారీరక వికాసానికి అవసరమైన పోషకాలు అందిస్తాయని రోజులో బిడ్డకు 8 నుంచి 10 సార్లు పాలు ఇవ్వాలని ఐ సి డి సి ఏ పి డి కె అనితాలక్ష్మి, తెలిపారు. ఈ కార్యక్రమంలో.... సూపర్ రెండెంట్ డాక్టర్ దిద్దే సిద్దార్థ కుమార్ మరియు ఐసిడిసిఏపి డి కె అనితాలక్ష్మి, సి డి పి ఓ డి వెంకటేశ్వరీ సూపర్ వైజర్ లు టి నాగ మణి , జే రేఖావాని మరియు అంగన్వాడీ టీచర్ లు అయాలు పాల్గొన్నారు.

## మహిళల ఆర్థికాభివృద్ధి కోసం, సమాజ ప్రగతికి

# ఛాంబర్ ఆఫ్ కామర్స్ మహిళా వింగ్ కార్యక్రమాలు

విశాఖపట్నం : మహిళల ఆర్థికాభివృద్ధి కోసం, సమాజ ప్రగతికి వైజాగపటం చాంబర్ ఆఫ్ కామర్స్ మహిళా వింగ్ ఎన్నో కార్యక్రమాలను చేపడుతోంది. ఇందులో భాగంగా మహిళలకు విభిన్న రంగాల్లో శిక్షణ ఇచ్చి.. ఉపాధి మార్గాలు చూపేలా పలు కార్యక్రమాలు చేపడుతున్నారు. మహిళలకు మెరుగైన ఉపాధి కోసం నైపుణ్యాలను సమకూర్చడానికి, వ్యవస్థాపకతను చేపట్టడానికి వారిని ప్రోత్సహించడానికి వృత్తి శిక్షణా తరగతులు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వీసీసీఐ మహిళా వింగ్ అధ్యక్షురాలు యడవల్లి హేమ, కార్యదర్శి సంధ్య గోడే ఒక ప్రకటనలో తెలిపారు. ఈ తరగతులకు 16 ఏళ్ల పైబడి మహిళలు అర్హులని పేర్కొన్నారు. కంప్యూటర్ అవగాహన, బ్యూటిషియన్ కోర్సు, వ్యాపారం మెళకువలు, గిఫ్ట్ బాక్స్ అలంకరణ, పూల అలంకరణ, బ్లాక్ ప్రింటింగ్, రిసెప్షనిస్ట్ ట్రైనింగ్, కాగితం సంచిల తయారీ, కొవ్వొత్తుల తయారీ, కేకుల తయారీలకు రూ. 100 నుంచి రూ. 250 నామమాత్రపు రుసుముతో శిక్షణ ఇవ్వనున్నామన్నారు. టైలరింగ్ కు రూ. 1000 రుసుముగా నిర్ణయించామన్నారు. తెల్ల రేషన్ కార్డుదారులకు మాత్రమే ఈ ఫీజులు వర్తిస్తాయన్నారు. ఇతరులకు ఫీజుల్లో వ్యత్యాసం ఉంటుందన్నారు. 80 శాతం హాజరు శాతంతో శిక్షణ పూర్తి చేసినవారికి సర్టిఫికెట్లు జారీ చేస్తామని చెప్పారు. మరిన్ని వివరాలకు 0891-2502154(సోమవారం నుండి శుక్రవారం వరకు ఉదయం 10 నుండి సాయంత్రం 6 వరకు) నంబర్లో సంప్రదించవచ్చునని వివరించారు. ఆగస్టు 12వతేదీ మధ్యాహ్నం 3 గంటలతో రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ముగుస్తుందన్నారు. తరగతులు ఈ నెల(ఆగస్టు) 16వ తేదీ నుంచి ప్రారంభమవుతాయని తెలిపారు. ఈ అవకాశాన్ని మహిళామణులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆసక్తి ఉన్న మహిళలు సిరిపురం దత్ ఐలాండ్ బిల్డింగ్ లోని రెండో అంతస్తులో వీసీసీఐ కార్యాలయంలో ఫీజు చెల్లించవచ్చు. లేదా ఫోన్ పే 7738838444, గూగుల్ పే/పేటిఎం 9849117400 నెంబర్లకు చెల్లించవచ్చు. ప్రతి కోర్సుకు సీట్ల సంఖ్య పరిమితం. ఫస్ట్ కమ్-ఫస్ట్ సర్వ్ ప్రాతిపదికన సీట్లు కేటాయించనున్నట్లు తెలిపారు.

## అఖిల భారత బీసీ సమాఖ్య

# రాష్ట్ర మహిళా చైర్మన్‌గా బి.పద్మావతి



గాజువాక: అఖిల భారత బీసీ సమాఖ్య రాష్ట్ర మహిళా చైర్మన్‌గా బి. పద్మావతి ఎంపికయ్యారు. గాజువాక శ్రీకృష్ణ దేవరాయ కళ్యాణమండపంలో గురువారం జరిగిన సమావేశంలో జాతీయ అధ్యక్షుడు సత్యవాడ శ్రీనివాస్ నియామకపత్రం అందజేసి శుభాకాంక్షలు తెలుపుతూ బీసీల అభ్యున్నతికి మరింతగా కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నన్ను మహిళా చైర్మన్ గా నియమించినందుకు అఖిలభారత బీసీ సమాఖ్య జాతీయ అధ్యక్షులు శ్రీనివాస్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్ లతో పాటు మిగతా కార్యవర్గం అందరికీ తన కృతజ్ఞతలు తెలియజేస్తూ, బీసీలు అంటే బ్యాక్వర్డ్ క్లాస్ కాదని బ్యాక్ బోన్ గా నిరూపిస్తానని, పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి నిరం తరం కృషి చేస్తానని పద్మావతి అన్నారు. ఓటు బ్యాంకు రాజకీయా లకు స్వస్తి పలికి బీసీలకు నిజమైన ఆత్మగౌరవాన్ని ఇస్తున్న నేటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని ఆదర్శంగా తీసుకుని బీసీల సంక్షేమానికి, అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఆమె అన్నారు.

ఈ కార్యక్రమంలో ఉంగరాల శ్రీనివాస్, సనపల రవీంద్రభరత్, పైడి శ్రీనివాస్, ధనుంజయ్, ఉత్తరాంధ్ర జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు మహిళా విభాగం నేతలు స్థానికులు అనేక మంది పాల్గొన్నారు.

# తల్లి పాలు తాగే బిడ్డకు తెలివితేటలు ఎక్కువ

## జిమ్సర్ అవగాహన శిబిరంలో వైద్యులు




సాగర్‌నగర్ : తల్లి పాలు తాగే బిడ్డకు మిగిలిన వారితో పోల్చితే సంపూర్ణ ఆరోగ్యంతో పాటు తెలివి తేటులు అధికంగా ఉంటాయని, ఊబకాయం, మధుమేహం వంటివి దరి చేరవని గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చి (జిమ్సర్) వైద్య నిపుణులు వెల్లడించారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా స్థానిక పెదజాలారి పేటలో జిమ్సర్ కమ్యూనిటీ మెడిసిన్ విభాగం గురువారం నిర్వహించిన అవగాహన శిభిరంలో పలువురు వైద్యులు ప్రసంగించారు. కమ్యూనిటీ మెడిసిన్ విభాగం అధిపతి డాక్టర్ ఎన్.జి.నాగమణి మాట్లాడుతూ జాతీయ కుటుంబ సంక్షేమ ఆరోగ్య సమాచారం ప్రకారం దేశంలో అప్పుడే పుట్టిన పిల్లలలో కేవలం 51 శాతం మందికి మాత్రమే తల్లిపాలు లభ్యమవుతున్నాయన్నారు. బిడ్డ పుట్టిన మొదటి గంటలో తల్లిపాలు అందడం వల్ల ప్రపంచ వ్యాప్తంగా 8.2 లక్షల మంది చిన్నారులు ప్రాణాలు రక్షించ వచ్చునని తెలిపారు. పుట్టిన ఆరునెలల వరకు తల్లిపాలు లభించే పిల్లలకు ఏవిధమైన రోగాలు దరిచేరవని పేర్కొన్నారు. పట్టణ ఆరోగ్య కేంద్రం ఇన్‌ఛార్జి వైద్యాధికారిణి డాక్టర్ వి.శారద మాట్లాడుతూ తల్లి పాలు ద్వారా కోవిడ్-19 వ్యాప్తి చెందదని తెలిపారు.

బిడ్డకు పాలివ్వడం వల్ల తల్లికి రొమ్ము సంబంధమైన కేన్సర్ వ్యాధులు దరి చేరవని తెలిపారు. ఈ సందర్భంగా మహి ళలలకు తల్లిపాలు అందిం చడంపై సూచనలు చేశారు. జిమ్సర్ వైద్యనిపుణులు డాక్టర్ చైతన్య, డాక్టర్ లక్ష్మిరాజ్య తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచులు అందురూ ఖచ్చితంగా శిక్షణ పొందాలి

## డివిజనల్ పంచాయతీ అధికారిణి ఆర్ శిరీష రాణి





విశాఖపట్నం జిల్లా (నర్సీపట్నం) : స్ట్రార్మ్స్ లో గురువారం కొనసాగుతున్న సర్పంచులు శిక్షణ తరగతులు లో నర్సీపట్నం డివిజనల్ పంచాయత్ అధికారిణి ఆర్ శిరీషారాణి ఆధ్వర్యంలో కొయ్యూరు, జీకే వీధి, చింత పల్లి మండలాల గ్రామ పంచాయతీ సర్పంచులకు మూడు రోజుల శిక్షణా కార్యక్రమం ప్రారంభమైనది. తొలి రోజు ఈ క్రింది అంశాలపై మాస్టర్ ట్రైనీలు గ్రామ పంచాయతీ సర్పంచులకు అవగాహన కల్పించడం జరిగింది. 1. గ్రామ పంచాయతీల ఏర్పాటు మరియు స్వరూపం 2. గ్రామపంచాయతీ సర్పంచ్ యొక్క అధికారాలు, విధులు మరియు బాధ్యతలు 3. గ్రామపంచాయతీలో కల్పించవలసిన మౌళిక సదుపాయాలు4. పీసా చట్టం -1996 5. గ్రామసభల నిర్వహణ మొదలగునవి. తొలి రోజు శిక్షణకు 50 మంది (53 మందికి గాను) సర్పంచులు హాజరయ్యారు. ఈ కార్యక్రమం లో మూడు మండలాల ఎంపీడీఓలు మేరీ రోజ్, చంద్రశేఖరరావు, లాలం సీతయ్య సర్పంచులు పాల్గొన్నారు.

**GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION** VIZAG

Total No of Tenders :2 Date: 04.08.2021

| S. No | Tender Notice No. | No of Works | Value of Works (ECV) | Down Loading Starting Date | Down Loading Ending Date | Last Date of submission of Bid | Date of opening of Tenders | Contact Phone No |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | Bheemili ZONE 'e' Procurement Short Tender Notice No.16/2021-22/E.E-I / DB, Dt:03-08-2021 | 16 Nos | Rs. 15519478/- | 04-08-2021 @ 11.00 AM | 07-08-2021 @ 03.00 PM | 07-08-2021 @ 03.30 PM | 07-08-2021 @ 03.35 PM | 0891 2746302 |
| 2 | 'e' Procurement Tender Notice No.24/ 2021-22/ EE-VA/ DB/ Dt:04-08-2021 | 2 Nos | Rs. 2.09 Lakhs | 04-08-2021 @ 07.00 PM | 09-08-2021 @ 02.00 PM | 09-08-2021 @ 02.30 PM | 09-08-2021 @ 03.00 PM | 0891 2746302 |

Note: For any other details required in respect of above tender notice please contact concerned phone number before applying for tender schedules and visit vsp: @ www.apeprocurement.gov.in For COMMISSIONER

స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ విశాఖ

బహిరంగ మలవిసర్జనను నిర్మూలిద్దాం

# విజయభాను సంపాదకీయం

## శాంతియుతంగా పరిష్కరించుకున్నదే కానీ....

మన దేశం ఏ సమస్యల్లో చిక్కుకున్నా సామరస్యంతో, శాంతియుతంగా పరిష్కరించుకున్నదే కానీ ఏ దేశంపైనా దాడి చేయలేదని, చైనా వలె ఆకస్మిక దురాక్రమణలకు పాల్పడలేదని పీవీ అన్నారు. దేశ రక్షణలో యువత పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. చైనాతో యుద్ధం సమయంలో దేశ యువతనుద్దేశించి పీవీ నరసింహారావు రాసిన ప్రత్యేకం వ్యాసం ఇది.

గత పదిహేనేండ్లలో మన విదేశాంగ ఆంతరంగిక విధానాల్లో బింబప్రతిబింబ భావమెంత వరకు కనిపించింది? ప్రపంచ దేశాలన్నింటికీ శాంతిపాఠాలు చెప్పి మనం చిల్లర మల్లర ఆంతరంగిక వ్యవహారాల్లో అశాంతి మార్గాలను అవలంబించకూడదు. విశ్వమానవ సమైక్యతను, సమానత్వాన్ని ఉద్బోధించిన మనం అడుగడుగునా కుల, మత, వర్గ, వ్యక్తి ద్వేషాలకు అవకాశమివ్వకూడదు.

మన దేశం శాంతి కాముకదేశం. మన జాతి ఎన్నడూ ఒకరితో కయ్యానికి కాలు దువ్వలేదు. మరొక దేశంపైన దాడి చేయలేదు. ఒకరి భూభాగం పైన కన్ను వేయలేదు. విశ్వ మానవ సౌభ్రాతృత్వానికీ, శాంతియుత సహజీవనానికీ మనమే బాటలు వేశాం. ఎంత విషమ సమస్యనైనా సరే, సామరస్యం ద్వారా పరిష్కరించవచ్చునని విశ్వసించాం. ఆ విశ్వాసాన్ని పురస్కరించుకొని అనేక సమస్యల పరిష్కారంలో సముచిత పాత్ర నిర్వహిస్తూ వచ్చాం. ఇదే మన సిద్ధాంతం. ఇదే మన సంప్రదాయం.

కానీ కాలం తారుమారైంది. శాంతికాముకత్వమంటే బలహీనత అనీ, సామరస్య ప్రవృత్తి అంటే చేతగానితనమనీ, సహజీవన విధానమంటే నిష్క్రియత్వమనీ- మన పొరుగుదేశమైన చైనా పాలకులు అపార్థం చేసుకున్నారు. అవసరమున్నా లేకున్నా యుద్ధానికే అలవాటుపడ్డ వారైనందున శత్రుదేశమేదీ అనువుగా కనపడలేదని మిత్రదేశంపైనే బలమదాలను ప్రదర్శించబూనారు. ప్రపంచ చరిత్రలో ఇటీవల కనీవినీ ఎరుగని అమానుషత్వం, శఠత్వం, సామ్రా జ్య కాంక్ష వారివేనన్న శాశ్వత దుష్కీర్తిని సాధించుకున్నారు. అయితే చైనా సేనల ఆకస్మిక దురాక్రమణకు భారతదేశం మరింత కాకలు తీరిందే కానీ చలించలేదు, ఛిన్నాభిన్నం కాలేదు. దేశ చరిత్రలో ఎన్నడూలేని ఉత్సాహం, ఐక్యభావం, నవ చైతన్యం చైనా దండయాత్ర ఫలితంగా వెల్లివిరిశాయి. ఈ నవ చైతన్యాన్ని సంఘటితపరచడమే నేడు మన ప్రథమ కర్తవ్యం.

ఏ ఉద్యమమైనా యువజనుల ఉత్సాహంతోను, అనుభవజ్ఞుల సలహా సంప్రదింపులతోను ముందుకు సాగుతుంటుంది. కావున నేటి దురాక్రమణను ప్రతిఘటించే కార్యక్రమం కూడా ప్రజా ఉద్యమ స్వరూ పం దాల్చవలెనంటే యువకులే దానికి వెన్నెముకగా నిలువక తప్పదు. దేశ రక్షణ కార్యక్రమంలో యువకులు ఏం చేయాలో చెప్పాలంటే, ఇంతవరకు యువకులేం చేస్తూ వచ్చారో క్లుప్తంగా సమీక్షించడం అసంగతం కాదనుకుంటాను. స్వాతంత్ర్యాన్ని ఒకసారి సాధించామంటే చాలు, అది ఎల్లకాలం సుస్థిరంగా తనంత తానే ఉంటుందన్న భావం మన దేశంలో కనీసం పరోక్షంగానైనా ప్రబలిందని అంగీకరించాలి. స్వాతంత్ర్య సముపార్జనం సందర్భంలో అశేష త్యాగాలు చేసి అచంచల దీక్షను ప్రదర్శించిన దేశ సేవకులెందరో రంగం నుంచి రాలిపోవడమో, తప్పుకోవడమో జరిగింది. నేటి యువకుల్లో చాలామంది స్వతం త్ర వాతావరణంలోనే జన్మించినవారు, బుద్ధి తెలిసినవారు. స్వాతంత్ర్య ఫలితాలకై పరస్పరం పోటీలు పడుతున్న సందర్భంలోనే వారి చైతన్యం ప్రారంభమైంది. వారు మల్లెపూలలా కనిపించే బియ్యాన్ని మాత్రమే చూశారు. కానీ ఎన్నిసార్లు దున్నితే, ఎన్ని నెలలు కష్టపడితే, ఎన్ని వడగండ్లను సహిస్తే, ఎన్ని కొడవళ్ళతో కోస్తే, చివరికి ఎన్ని రోకండ్లతో దంచితే ఆ బియ్యం తయారయ్యాయో తెలుసుకుంటేనే కాని వాటి విలువ తెలియదు. కావున భారత స్వాతంత్ర్య సమర చరిత్రను సమగ్రంగా తెలుసుకొని కేవలం మేధాపరంగానే కాక భావనాత్మకంగా నాటి త్యాగపూరిత వాతావరణంలో తాదాత్మ్యం పొందడం నేటి యువకుల ప్రథమ కర్తవ్యమైయున్నది.

## మహిళా పక్షపాతిగా సీఎం జగన్ చరిత్రలో నిలిచిపోతారు

### - వైకాపా నగర మహిళా నాయకురాలు పేడాడ రమణి కుమారి




విశాఖసిటీ : మహిళా పక్షపాతి గా సీఎం జగన్మోహన్ రెడ్డి చరిత్రలో నిలిచిపోతారని వైసీపీ మహిళా నాయకురాలు పేడాడ రమణి కుమారి ఆశాభావం వ్యక్తం చేశారు.గురువారం విశాఖ పట్నం జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ ఛైర్‌పర్సన్ పల్లా చిన్నతల్లి దంపతులను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం తో సత్కరించి పేడాడ రమణి కుమారి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రమణి కుమారి మాట్లాడుతూ మహిళలకు ఏభై శాతం నామినేటెడ్ పోస్టులు ఇచ్చి గౌరవించిన జగన్ ని రాష్ట్రంలోని మహిళలందరూ రుణపడి ఉంటారని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమం లో ఏపీ బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ యువశ్రీ ,మెట్ట దమయంతి తది తరులు పాల్గొని చిన్నతల్లి కి అభినందనలు తెలిపారు.

## పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి శంకుస్థాపన చేసిన నగర మేయర్



విశాఖపట్నం : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి గురువారం 8వ జోన్ 89వ వార్డు లోని యల్లపువానిపాలెం - 2(కొత్త పాలెం) నందు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రాష్ట్ర పర్యాటక మరియు సాంస్కృతిక శాఖామాత్యులు ముత్తంశెట్టి శ్రీనివాస రావుతో కలిసి శంకుస్థాపన చేశారు. మంత్రివర్యులు మాట్లాడుతూ మన రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ప్రజల మేలు కోరి ఎన్నికల హామీలో ఇచ్చిన నవరత్నాలతో పాటూ, ప్రజల ఆరోగ్యం కొరకు ఆరోగ్యశ్రీ లో అనేక రోగాలకు వైద్యం సేవలు చేర్చారని తెలిపారు. ప్రస్తుతం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వార్డులలో రూ.80 లక్షల వ్యయంతో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంనకు శంకుస్థానం చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం నగర మేయర్ మాట్లాడుతూ ఎపి హెల్త్ సిస్టం స్ట్రెంతనింగ్ మరియు జాతీయ ఆరోగ్య పథకం నిధుల నుండి రూ. 80 లక్షల అంచనా వ్యయంతో నేడు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి శంకుస్థాపన చేయడం నాకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని, పనులు వెంటనే ప్రారంభించి ప్రజలకు ఆరోగ్య కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకురావాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజల ఆరోగ్యమే ముఖ్యమని ప్రతి వార్డులో ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నారని, పేద ప్రజల కొరకు నవరత్నాలులో భాగంగా ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తూ, బడుగు బలహీన వర్గాల అభ్యుదయానికి ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో 89వ వార్డు కార్పొరేటర్ దాడి వెంకటరామేశ్వరరావు, రాష్ట్ర విద్యాశాఖ చైర్మన్ మల్ల

విజయప్రసాద్, అయిదవ జోనల్ కమిషనర్ చక్రవర్తి, కార్యనిర్వాహక ఇంజనీరు, 89వ వార్డు వైసిపి ఇంచార్జ్ దొడ్డి రమణ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఏపీ గిరిజన సంక్షేమ శాఖకు 5 జాతీయ అవార్డులు



అమరావతి: ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమశాఖకు 5 జాతీయ అవార్డులు దక్కాయి. దాంతో పాటు గిరిజన కో ఆపరేటివ్ కార్పొరేషన్(జీసీసీ) దేశంలోనే మూడు నంబర్‌వన్ అవార్డులు సాధించింది. వన్ ధన్ యోజన, చిన్నతరహా అటవీ ఉత్పత్తులకు కనీస మద్దతు ధరలను కల్పించడంలోనూ, సేంద్రీయ, సహజ ఆహార ఉత్పత్తుల మార్కెటింగ్‌లోనూ జీసీసీ.. జాతీయ స్థాయిలో దేశంలోనే మొదటి ర్యాంకులను సాధించిందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పాముల పుష్ప శ్రీవాణి తెలిపారు. జాతీయ స్థాయిలో ఐదు అవార్డులు రావడం గర్వకారణమని ఆమె పేర్కొన్నారు. జీసీసీ వివిధ విభాగాల్లో సాధించిన ప్రగతి మేరకు ట్రైఫెడ్ ఈ అవార్డులను ఇవ్వనుందని పుష్ప శ్రీవాణి తెలిపారు.

## సమయం కవి

### కోరికలు

ఆలోచనల నుండి కోరికలు ఉద్భవం
ప్రగతి సాధన పతనం అనుభవం
ఆలోచనల వలనే సాధ్యం
కోరికల వలన కర్మాచరణ
వివిధ పరిణామాల సంభవం
కోరికలకు అంతం ఎక్కడ?
సముద్రంలో అలల వలే
కోరికల నిరంతర ప్రవాహం
మానసిక చింతన, ఆందోళన
అలుపెరుగని జీవిత పోరాటం
కోరికలను జయించుట కంటే
నియంత్రణే ఉత్తమం
నిత్యజీవిత పోషణార్థం
అవసరమైన వాటికోసం ప్రయత్నం
మనస్సు పగ్గాలతో కోరికల
గుర్రాలకు కళ్లెం వేస్తూ
సంతృప్తితో నిండైన జీవితం
అత్యుత్తమం, సదా ఆచరణీయం

...కవితా రచన
సి.ప్రతాప్

## పంచాంగం

మాసం : ఆషాడ; తిథి :త్రయోదశి సా.5.18; ఆరుద్ర ఉ.6.34; వ.రా.7.26ల 9.08.

శుక్రవారం 06-08-2021

**మేషం** : సమయానికి నిద్ర, భోజనం ఉండదు. ఉద్యో గులకు పై అధికారుల ఒత్తిడి కలుగుతుంది. అవసరాలకు అనుకున్న సమయానికి ధనం చేతికి అందుతుంది. రాజకీయ నాయకులకు అనుకూలం. నూతన వ్యాపారములు చేయువారికి అనుకూలించును. ఆరోగ్యం బాగుంటుంది. పాత సన్నిహితులను కలుసుకుంటారు. **వృషభం** : దూర ప్రయాణములు చేస్తారు. దర్ఘీరోగులు మాత్రం జాగ్రత్త అవసరం. పెద్దల సహకారం కలుగును. శరీర ఒత్తిడి అలసట ఎక్కువగా ఉంటుంది. నిరుద్యోగులకు ఉపశమనం కలుగుతుంది. పెద్దల సహకారం కలుగును. **మిథునం** : దూరపు బంధువులతో ఇష్టాగోష్ఠి చేస్తారు. నూతన సినీ రంగంలో ప్రవేశించు వారికి గుర్తింపు కలుగుతుంది. విందు, వినోద కార్యక్రమాల్లో పాల్గొం టారు. ఆరోగ్యం బాగుండును. **కర్కాటకం** : వృత్తి వ్యాపారాలు చేయువారు ముఖ్యమైన నిర్ణ యాలు తీసుకుంటారు. ఆధ్యాత్మిక, దైవ, సేవా కార్యక్రమాలపట్ల ఆసక్తి పెరుగుతుంది. మీ బాధ్యతలు ఇతరులకు అప్పగించవద్దు. ఎంత సంపాధించినా ధనం నిలబెట్ట లేకపోతారు. మీ ప్రత్యర్థుల విషయంలో అప్రమత్తంగా మెలగండి. సహోద్యోగులు మనసు తెలిసి వ్యవహరిస్తారు. **సింహం** : ఆర్థిక విషయాలలో ప్రోత్సాహకరంగా వుంటుంది. కష్టమైన పనులన్నింటిని దిగ్విజయంగా పూర్తిచేస్తారు. ఉద్యోగస్తులు ఒత్తిళ్ళు, ప్రలోభాలకు దూరంగా ఉండటం మంచిది. కుటుంబీకులు మీ అభిప్రాయా లతో ఏకీభవిస్తారు. కొబ్బరి, పండ్ల, పూల, కూరగాయలు, చిరు వ్యాపా రులకు పురోభివృద్ధి. **కన్య** : బంధుమిత్రులను కలుసుకుంటారు. కొత్త పరిచయాలు ఏర్పడతాయి. మీ మనస్సుకు ఆనందం కల్గించే పరిణామాలు చోటు చేసుకుంటాయి. ఆర్థికంగా లాభం. ప్రియతముల వైఖరిలో మార్పు, ఆనందం కలుగుతుంది. **తుల** : బంధువుల ఆకస్మిక రాక మీకు ఎంతో ఆశ్చర్యానికి గురి చేస్తుంది. ఏదన్న అమ్మకానికి చేయు ప్రయత్నాలలో సఫలీకృతులు కాగలరు. నిరుద్యో గులకు సదవకాశాలు లభిం చినప్పటికిని వాటిని సద్వినియోగం చేసుకొలేకపోతారు. ఓర్పు పట్టుదలతో శ్రమించి అనుకున్నది సాధిస్తారు. పొదుపు ఆవశ్యకతను గుర్తిస్తారు. **వృశ్చికం** : రిటైల్, రియల్ ఎస్టేట్ రంగాల వారు కీలక నిర్ణయాలు తీసుకుంటారు. కుటుంబ సభ్యులతో ఉల్లాసంగా గడుపుతారు. మీరు మార్పు కోసం ఆరాటపడతారు. కొత్త ఆలోచనలు మీ మదిలో మెదులుతుంటాయి. **ధనుస్సు** : బ్యాంకు వ్యవహారాలలో అపరిచిత వ్యక్తులపట్ల అవసరం. పెద్దల ఆరోగ్యము గురించి ఆందోళన చెందుతారు. గృహమునకు కావలసిన వస్తువులను కొనుగోలు చేస్తారు. ప్రైవేటు సంస్థలలోని వారికి పనిభారం అధికమవుతుంది. **మకరం** : వృత్తి వ్యాపారాలకు సంబంధించి ముఖ్య మైన నిర్ణయాలు తీసు కుంటారు. ప్రముఖ వ్యక్తులను కలుసుకుంటారు. మీ ప్రతి భకు గుర్తింపు లభిస్తుంది. కోర్టు వ్యవహారాల్లో ప్లీడర్ల ధోరణి ఆందోళన కలిగి స్తుంది. మిత్రులను కలుసుకుంటారు. సోదరీ, సోదరులతో ఏకీభవించలేరు. ఉద్యో గస్తులు అధికారులతో సంభాషించునప్పుడు మెళుకువ అవసరం. **కుంభం** : బ్యాంకుల ఆర్థిక సంస్థలతో వాయిదా పడతాయి. స్త్రీలు టి.వి.ఛానెళ్ళ కార్యక్రమాల్లో రాణిస్తారు. విద్యార్థుల్లో మనోధైర్యం, ఏకాగ్రత నెలకొంటాయి. దూర ప్రయాణాలు, పుణ్యక్షేత్రాల సందర్శ నలకు పథకాలు రూపొందిస్తారు. మీ అలవాట్లు, బలహీనతలు గోప్యంగా ఉంచటం క్షేమదాయకం. ఖర్చులు పెరిగే ఆస్కారం ఉంది. **మీనం** : వృత్తి పరమైన సమా వేశాలకు అను కూలం. లక్ష్యసాధనకు మీరు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. న్యాయ, బోధన కళారంగాలవారికి శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది. దీక్షా, పట్టుదలతో అనుకున్న లక్ష్యం సాధిస్తారు. వ్యాపారాల్లో భాగస్వామి సహాయ సహకారం లభిస్తుంది. మీ కళత్ర మొండివైఖరి మీకు చికాకు కలిగిస్తుంది. రుణయత్నాల్లో స్వల్ప ఆటంకాలు ఎదుర్కుంటారు.

# సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన పెంచండి



విశాఖపట్నం : ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన్ కల్పించాలని జివిఎంసి కమిషనర్ డా. జి. సృజన అధికారులను ఆదేశించారు. గురువారం ఆమె రెండవ జోన్ 10వ వార్డు పరిధిలోని ఆదర్శ్ నగర్ తదితర ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా సీజనల్ వ్యాధులపై మలేరియా విభాగం వారు ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో పాల్గొన్నారు. కీటక జనిత వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, చికున్ గున్యా మొదలైనవి నియంత్రణకు లార్వా నిర్మూలనకు కార్యక్రమంనకు స్ప్రేయింగ్ చేయించాలని, దోమలు నియంత్రణకు నిరంతరం ఫాగింగు చేయాలని, వర్షా కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ఎక్కడా నీటి నిల్వలు లేకుండా చూడాలని, వారంలో ప్రతీ శుక్రవారం “డ్రై డే” పాటించాలని, కొబ్బరి బొండాలు, ప్లాస్టిక్ సీసాలు ఇంటి పరిసరాలలో ఉండకుండా చూడాలని మలేరియా సిబ్బందిని ఆదేశించారు. రెసిడెన్షియాల్ వెల్ఫేర్ అసోషియేషన్ (ఆర్.డబ్ల్యూ.ఎస్), ఆర్.పి.లు వారితో మాట్లాడుతూ సేవా కార్యక్రమం ఏ ఏ ప్రాంతాలలో చేస్తున్నారని ఆరా తీశారు. అనంతరం డోర్ టు డోర్ చెత్త నిర్వహణ చేయు విధానాన్ని పరిశీలించి, ప్రతీ ఇంటి నుండి తడి-పొడి మరియు

ప్రమాధకరమైన చెత్తను వేరు వేరుగా సేకరించాలని ఎఎంఒహెచ్ ను ఆదేశించారు. కాలువలలో చెత్త సరిగా తీయడంలేదని, కాలువలలో ఉన్న చెత్తను దగ్గరుండి తీయించాలని శానిటరీ కార్యదర్శిని ఆదేశించారు. వార్డులో త్రాగునీరు సమయానికి రావడంలేదని స్థానికులు కమిషనర్ కు తెలపగా, సంబందిత సహాయక ఇంజినీరు(వాటర్ సప్లై)ను ప్రతీ రోజూ త్రాగునీరు సమయం ప్రకారం అందించాలని ఆదేశించారు. డో.నెం. 03-23/1 ఇంటిలో డాబా పై కంపోస్ట్ ఎరువు తయారు చేస్తున విధానాన్ని పరిశీలించి వారిని అభినందించారు. కంపోస్ట్ ఎరువు తయారు చేయుటకు పాటించవలసిన పద్దతులను, వాటి ఉపయోగాలను తెలిపి వారికి కొన్ని సూచనలు ఇచ్చారు. కంపోస్ట్ ఎరువు తయారు చేయుటకు సహాయ సహకారాలు

అందించాలని, వార్డులోని బరియల్ గ్రౌండ్ పాడైనందున, దానికి మరమత్తులు చేయించాలని జోనల్ కమిషనర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన వైద్యాధికారి కె.ఎస్.ఎల్.జి. శాస్త్రి, జోనల్ కమిషనర్ బి.రాము, ఎఎంఒహెచ్ కిషోర్, ఎసిపి భాస్కర బాబు, కర్యనిర్వాహక ఇంజినీర్లు చిరంజీవి, మత్స్య రాజు, ఉప కర్యనిర్వాహక ఇంజినీర్ వంశీ, సహాయక ఇంజినీర్లు అప్పాజీ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఐసీడీఎస్ అర్బన్ -1 సిడిపిఓ రమణికుమారిని కలిసిన రెయ్యి వెంకట రమణ...



కంచరపాలెం : ఐసీడీఎస్ అర్బన్ -1 సిడిపిఓ రమణికుమారిని 51 వ కార్పొరెటర్ రెయ్యి వెంకట రమణ గురువారం మర్యాద పుర్వకంగా కలిశారు . అంగన్వాడీ కేంద్రాల ద్వార ప్రభుత్వం అందజేస్తున్న సేవలను ప్రజలకు చేరువ చేయాలని కోరారు . ఈమేరకు ఆర్ .అండ్ .బి కూడలి వద్ద నున్న ఐసీడీఎస్ కార్యలయంలో ఆమెను కలసిన రెయ్యి వెంకట రమణ ఆమేకు శాలువాతో సత్కరించి పుష్పగుచ్చాలు అందజేసారు . ఆయనతో పాటుగా కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ పైడి శ్రీను గారు, కరిమిరెడ్డి శ్యామ్ తదితరులు వున్నారు.

# పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

## - ఎమ్మెల్యే నాగిరెడ్డి



గాజువాక : జోన్ సిక్స్ 64 వ వార్డులో జగనన్న పచ్చ తోరణం కార్య క్రమాన్ని గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి గురువారం ప్రారం భించారు. జీవీఎంసీ 64 వ వార్డు వెంకన్న పాలెం గ్రామంలో వార్డ్ ఇంచార్జ్ ధర్మాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మొక్కలు నాటే కార్యక్రమానికి ఎమ్మెల్యే నాగిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొనీ ఎమ్మెల్యే చేతుల మీదుగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని, పచ్చదనం పెంపొందిం చేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ముందుకు వచ్చి కార్యక్రమం రూపొందించడం అభినంద నీయమన్నారు. అయనను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ ఒక్క మొక్క నాటాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తూ ముందుకు తీసుకెళ్తున్న ఘనత ఒక జగన్మోహన్ రెడ్డికే చెందుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో మార్టుపూడి పరదేశి, తిప్పల గోపి రెడ్డి, పితాని అన్నవరం, సుమన్, కోరాడ సన్యాసి రావు, అప్పల రెడ్డి, చిన్నారావు, ధర్మాల అచ్చుత్ రెడ్డి, ఆనంద రెడ్డి, బాపనయ్య, పెంటయ్య, సలీం, కొవిరి నూక రాజు, ఆనంద రెడ్డి, కదిరి తతారావు, ధర్మాల అప్పల రెడ్డి, బొట్టు అప్పల రెడ్డి, బొట్ట రమణా రెడ్డి వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి స్థల పరిశీలన



ములగాడ :విశాఖ పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతం 63వ వార్డు క్రాంతి నగర్ లో నూతనంగా నిర్మించిన బోవు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణము కొరకు వార్డ్ కార్పొరేటర్ గల్లాచిన్న, వార్డు అధ్యక్షులు మరియు పార్టీ నాయకులతో కలిసి పశ్చిమ నియోజకవర్గం వైకాపా ఇంచార్జ్, రాష్ట్ర విద్య సంక్షేమ మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్.మల్ల విజయప్రసాద్ స్థల పరిశీలన చేశారు. గురువారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మౌలిక సదుపాయాల కల్పనకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా నేతలు పూడి మల్లేశ్వరరావు పిలక రామ్మోహన్రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 24 వ రోజుకు చేరిన 2008 డీఎస్సీ అభ్యర్థుల రిలే నిరాహార దీక్ష



పాడేరు : 2008 డిఎస్సి గిరిజన అభ్యర్థులకు నియామక పత్రాలు ఇవ్వాలని కోరుతూ గిరిజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహారదీక్ష నేటికి 24 వ రోజుకు చేరింది. దీక్షలో నాయకులు గంగాధర్,అప్పలస్వామి మాట్లాడుతూ...

2008 నుండి ఉద్యోగం కోసం ఎదురు చూస్తున్న సాంకేతిక ఇబ్బందుల పేరుతో ఉత్తర్వులను నిలుపుదల చేయడం అన్యాయం అన్నారు. జిల్లా కలెక్టర్, పిఓ ఐ. టి.డి.ఏ మరియు గిరిజన ప్రజాప్రతినిధులు,జోక్యం చేసుకోని సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఇతర ఉద్యోగం కోసం వయో పరిమితి దాటి పోతుందని, మనవతా దృక్పదం సమస్యను పరిష్కరించాలని కోరుతున్నాము. దీక్షలో అభ్యర్థులు పాల్గొన్నారు.

# సత్యదేవుని నిత్యాన్నదాన ప్రధకానికి రూ.1,00,000/- విరాళం



అన్నవరం : తూర్పుగోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్య నారాయణ స్వామివారి దేవ స్థానంలో ఎంతో ప్రతిష్టాత్మ కంగా నిర్వహిస్తున్న నిత్యాన్న దాన పధకానికి తూర్పుగోదావరి జిల్లా జి.రంగంపేట గ్రామానికి చెందిన కె.సీతారామమూర్తి రూ.1,00, 000/- విరాళమును దేవస్థానం పిఆర్వో కొండలరావు కు అందజేసి ప్రతీ సంవత్సరం దీనిపై వచ్చు వడ్డీతో వైశాఖ బహుళ చవితి రోజున శ్రీమతి నూకల.రామలక్ష్మి పేరున అన్నదానం జరిపించవలసిందిగా కోరారు.ఈ సందర్భంగా పిఆర్వో కొండలరావు దాతలను అభినందించారు.ఈ కార్యక్రమంలో వ్రత పురోహితుడు ముత్య.సత్యనారాయణ పాల్గొన్నారు.

## కోటి 30 లక్షల నిధుల తో చేపట్టనున్న

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు



పెద్దాపురం/రూరల్ : రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు పెద్దాపురం పట్టణంలో 80 లక్షల నిధులతో అర్బన్ హెల్త్ సెంటర్ ను, మండలంలోని కట్టమూరు గ్రామంలో సి డిఎఫ్ నిధులు 50 లక్షల నిధులతో రక్షిత మంచినీటి పథకానికి రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దొరబాబు బుధవారం శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వైద్యానికి, విద్యకు కు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు పెద్దాపురం పట్టణంలో రెండు నూతన అర్బన్ సెంటర్ కోటి 60 లక్షలు నిధులు మంజూర య్యాయని గతంలో బంగారమ్మ గుడి వద్ద అర్బన్ హెల్త్ సెంటర్ శంకుస్థాపన చేయడం జరిగిందని, పనులు పురోగతిలో ఉన్నాయని, అదేవిధంగా పాత ప్రభుత్వ ఆసుపత్రి భవనం స్థలములో లో 80 లక్షలతో మరొక అర్బన్ హెల్త్ సెంటర్ ను నిర్మాణానికి శంకుస్థాపన చేశామని తెలిపారు. కట్టమూరు గ్రామంలో ముఖ్యమంత్రి అభివృద్ధి నిధులు 50 లక్షలతో నిర్మిస్తున్న రక్షిత మంచినీటి పథకానికి శంకుస్థాపన చేసిన చైర్మన్ దొరబాబు. అనంతరం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తల్లిపాల వారోత్సవాలు పాల్గొని గర్భిణీ స్త్రీలకు ఆహారం కిట్లను చైర్మన్ అందజేశారు. ఈ సందర్భంగా సభలో లో మాట్లాడుతూ గర్భిణి స్త్రీలతో పాటు గర్భంలో ఉన్న శిశువు ఆరోగ్యంగా ఉండాలని ప్రభుత్వం నాణ్యమైన సంపూర్ణమైన ఆహారాన్ని ఉచితంగా అందజేస్తుంది చెప్పారు. కట్టమూరు గ్రామంలో 50 లక్షలతో నిర్మించిన మంచినీటి పథకం ద్వారా మంచినీటిని గ్రామంలో అందించడం జరుగుతుందని చెప్పారు. పెద్దాపురం నియోజకవర్గానికి జల జీవన్ మిషన్ కింద 22 కోట్లు మంజూరయ్యాయని త్వరలోనే ఆ పనులకు శంకుస్థాపన చేసి ప్రారంభించడం జరుగుతుంది చెప్పారు. దీని ద్వారా ఇంటింటికి మంచి నీటి కుళాయి లను ఏర్పాటు చేసి నీటిని అందించడం జరుగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు, వైస్ చైర్మన్ లు నెక్కంటి సాయి ప్రసాద్ కనకమహాలక్ష్మి మున్సిపల్ కమిషనర్ జి.సురేంద్ర మున్సిపాలిటీ డి ఈ ఆదినారాయణరావు, ఈఈ శ్రీలక్ష్మి, కౌన్సిలర్లు కనక సుబ్రహ్మణ్యేశ్వర, ముప్పన వీర్రాజు, కట్టమూరు సర్పంచి పుష్ప రత్నం, వైస్ సర్పంచి బండార్ చంటి బాబు ఆర్. డబ్ల్యు ఎస్ జెఇ అప్పలరాజు, గ్రామ పెద్దలు, అంగన్వాడి కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# డోకులూరు పాఠశాలను సందర్శించిన పాడేరు ఐటీడీఏ పిఓ





పాడేరు : పాడేరు మండలం డోకులూరు, గొండలి, ఇరడపల్లి గ్రామాల్లో గురువారం పాడేరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి గోపాల కృష్ణ రోనాంకి పర్యటించారు. ముందుగా డోకులూరు గిరిజన బాలురు పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాలలో వెళ్లి నాడు నేడు పనులు పరిశీలించారు. పాఠశాలలో నాడు నేడు పనులు బాగా చేయించారని ప్రధానోపా ధ్యాయుడు హేమ చందర్ ను అభినందించారు.పాఠశాలలో తక్షణమే ప్రహరీ గోడలు నిర్మించాలని ఇంజినీరింగ్ అధికారులకు ఆదేశించారు.

అనంతరం గ్రామ సచివాలయంలో వెళ్లి అటెండెన్స్ రిజిస్టర్ మూమెంట్ రిజిస్టర్లు పరిశీలించి ఈ రోజు విధులకు ఎంతమంది వచ్చారు వివరాలను పంచాయతీ సెక్రెటరీ ని అడిగి తెలుసుకున్నారు.అనంతరం గొండలి గ్రామ సచివాలయంలో వెళ్లి కడుతున్న నూతన సచివాలయన్ని సందర్శించి అసంతృప్తిగా ఉన్నపనులను సెప్టెంబర్ 15వ తేదీ నాటికి గ్రామ సచివాలయం రైతు భరోసా కేంద్రాలు పనులు తక్షమే పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు.

# పౌష్టికాహార కిట్లు పంపిణీ



గాజువాక: తల్లిపాలు వారోత్సవాలలో భాగంగా గురువారం 72వ వార్డు చిన గంట్యాడ అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు జగనన్న పౌష్టికాహారం కిట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. 72వ వార్డ్ వైయస్ఆర్సిపి ఇన్చార్జి సిరట్ల శ్రీనివాస్ (వాసు) ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని సద్వి నియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ నూకేశ్వరి తో పాటు నిర్మల, ఆదిలక్ష్మి, నాగమణి, ఛాయ లక్ష్మి, వరలక్ష్మి, విజయ, గాయత్రి, కనకమ్మ, సంతోష్, మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

## కరోనా బాధితులకు

# చైర్ పర్సన్ ఆదిలక్ష్మి వితరణ



విశాఖపట్నం జిల్లా (నర్సీపట్నం) : పీపుల్స్ వెల్ఫేర్అసోసియేషన్ డైరెక్టర్ జెస్సీపాల్ రెబ్బవరపు అధ్యక్షతన కరోనాతో బాధపడుతున్నం ఐ- కుటుంబాలకు 25 కేజీల బియ్యం , నెలకు సరిపడిన కిరాణా సరుకులు అలాగే వాటితో పాటు శానిటైజర్, మాస్కులు మరియు టాబ్లెట్స్ కలిగిన కిట్లు అందించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో ఉన్న ప్రతి జిల్లాలో 100 కుటుంబాలకు ఈ సహాయం చేయుచున్నారు. పేదలకు ఎల్లప్పుడూ అండగా నిలబడి వారినకి సహాయం చేయడంలో మా సంస్థ ఎల్లప్పుడూ ముందు వుంటుందని తెలియజేశారు. పేదలను కష్ట కాలంలో అక్కున చేర్చుకుని వారిని ఆదరించడమే నిజమైన సమాజ సేవ అని మరొకసారి ఋజువు చేశారు.

ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు చోటి,నాని, పాస్టర్ యస్ కే పాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యలక్ష్మి మారిశెట్టికి

## డాక్టరేటు ప్రదానం



ఆంధ్రాయూనివర్శిటీ : పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లి గూడెంకి చెందిన ఆర్యలక్ష్మి మారిశెట్టికి 'ఫార్మకోగ్నసి, ఫైటో కెమికల్ మరియు ఫార్మకొలాజికల్ ఇన్వెస్టిగేషన్ ఆఫ్ లాసియా స్పినోసా : ఇన్ సిలికో, ఇన్ వైవో స్టడీస్' అనే అంశంపై ఆచార్య బట్టు గంగా రావు ఫార్మశీ విభాగం ఆంధ్ర విశ్వవిద్యాలయం వారి పర్యవేక్షణలో పరిశోధన చేసినందుకు గాను పిహెచ్డి ప్రదానం చేసింది.

# జిల్లా కలెక్టర్ ను కలిసిన డా. గొర్లె టైటస్



దేవరాపల్లి : విశాఖ జిల్లా కలెక్టర్ గా ఇటీవలే పదవీ బాధ్యతలు చేపట్టిన డా,, ఎ .మల్లికార్జునను గురువారం ప్రైమ్ మినిస్టర్ మైనారిటీస్15 పాయింట్స్ ప్రోగ్రాం కమిటీ విశాఖ జిల్లా సభ్యులు డాక్టర్ గొర్లే టైటస్ మర్యాద పూర్వకంగా కలిసి కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా మైనారిటీస్ పలు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల పై కలెక్టర్ తో చర్చించడం జరిగింది. ప్రభుత్వం ప్రకటించిన పాస్టర్లు గౌరవ వేతనం విషయం గురించి కూడా మాట్లాడటం జరిగింది . విశాఖపట్నం జిల్లాలో ఉన్న పాస్టర్లు అందరికీ గౌరవ వేతనం అందజేసే విధంగా చూడాలని కలెక్టర్ ని కోరారు.అదే విధంగా జిల్లాలోని పలు అభివృద్ధి కార్యక్రమా లపై కలెక్టర్ గారితో చర్చించారు.ఈ కార్య క్రమంలో కేత సుదర్శన్, ఎస్. కె సలీం తదితరులు పాల్గొన్నారు.

# గాయపడిన సర్పంచ్ సింహాచలంను పరామర్శ



కొయ్యూరు : కొయ్యూరు మండలం బూదరాళ్ళు ఘాట్ రోడ్డు ప్రమాదంలో గాయపడిన రాజేంద్రపాలెం సర్పంచ్ పిట్టా సింహాచలం, కుటుంబ సభ్యులను, షేక్ ఖాన్ను వైసిపి మండల అద్యక్షులు జల్లి బాబులు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిటిసి అభ్యర్థి నూకాలు, బల్లా ప్రసాద్, నరేష్, గుమ్మా చిన్న పాల్గొన్నారు.

## కోవిడ్ నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవు

### పెద్దాపురం రెవెన్యూ డివిజనల్ అధికారి ఎస్.మల్లిబాబు



పెద్దాపురం : కోవిడ్ నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవని పెద్దాపురం రెవెన్యూ డివిజనల్ అధికారి ఎస్. మల్లిబాబు ఒక ప్రకట నలో తెలియజేశారు. కరోనా మూడవ వేవ్ వస్తుందని నిపుణుల సూచనల మేరకు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కోవిడ్ నిబంధనలు పాటించాలని ఆర్డీవో కోరారు. ఆగస్టు 10 వ తేదీ నుండి డివిజన్ లో దుకాణాల వద్ద గుంపులు గుంపులుగా మాస్కులు లేకుండా, సామాజిక దూరం పాటించకుండా ఉన్నట్లయితే దుకాణ యజమానిపై 10 వేల రూపాయల జరి మానా, దుకాణం మూసివేయడం చేపడుతామని తెలియజేశారు. మరీ ముఖ్యంగా శ్రావణ మాసంలో వివాహ ముహూర్తాలు అధికంగా ఉన్నందున ముందుగా తహసీల్దార్ యొక్క అనుమతిని పొంది ఉండాలని తెలిపారు. కుటుంబంలో వివిధ రకాల ఫంక్షన్లు జరిగినపుడు కూడా వారం రోజులు ముందుగానే తహశీల్దార్ అనుమతి పొందాలన్నారు. అనుమతి పొందకుండా కుటుంబాలలో ఫంక్షన్లు జరిగినట్లతే కోవిడ్ నిబంధనలు అనుసరించి పోలీసు వారు చర్యలు తీసుకుంటారని పేర్కొన్నారు. కోవిడ్ నియంత్రణలో భాగంగా నియమించిన సంబంధిత అధికారులు తరచూ తనిఖీలు చేపడతారని ఆర్డిఓ తెలిపారు ప్రతీ ఒక్కరూ మాస్కును ధరించి, సామాజిక దూరం పాటిస్తూ కోవిడ్ బారిన పడకుండా రక్షించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## తల్లి వారోత్సవాల ర్యాలీ

అనంతగిరి : తల్లి పాలు వల్ల పిల్లలకు కలిగే ఆరోగ్యంపైచిన్న పిల్లలకు తల్లి పాలు తాగితే ఇమ్యూనిటీపవర్ పెరుగుతుందని వ్యాధి నిరోధక శక్తినీఇవ్వటంతో పాటు జీవితాంతం కవచం గాఉపయోగపడతాయనవైద్యులు వివరించారు. పోతపాలు స్థానంలో బిడ్డకు తల్లి పాలు ఆరోగ్యాన్ని చేకూరుస్తుందని డాక్టర్లు తెలిపారు తల్లిపాలతో బిడ్డకు వ్యాధినిరోధక వ్యవస్థ నిర్మాణం జరుగుతుందని తల్లిపాలు వారోత్సవాల సందర్భంగా అంగన్వాడీ కార్యకర్తలు ఏఎన్ఎంలు ర్యాలీగా వెళ్లి తల్లిపాలు శ్రేష్ట కరమైనది అని పుట్టిన బిడ్డకు సంవత్సరంన్నర వరకు తల్లిపాలు పట్టాలని తల్లిపాలు బిడ్డల ఆకలి తీర్చడం తోపాటు బిడ్డకు అవసరమైన అన్ని పోషకాలు అందిస్తాయని ముఖ్యముగా బిడ్డకు జీర్ణ వ్యవస్థ మెరుగు పడుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త సుబ్బలక్ష్మి,ఏయన్ మ్ రాజలక్ష్మి.సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

## గొర్లి గోపి సేవలు అభినందనీయం





పరవాడ : సేవకు నిదర్శనము, అన్యాయానికి సింహ స్వప్నంలా సేవలు అందిస్తున్నారు గొర్లివాని పాలెం సర్పంచ్ గొర్లి అమ్మలు కుమారుడు గొర్లిగోపి అనడములో ఎటువంటి సందేహములేదు. ఇటీవలే అయన జన్మదిన సందర్భంగా సర్పంచ్ సోల్జర్స్ అనే పేరుతో అన్నంపరబ్రహ్మస్వరూపం అనే నినాదంతో గౌతులచ్చన్న నగర్ జంక్షన్ వద్ద ఒకషాపును ఏర్పాటు చేశారు. ఈ షాపును స్థానిక శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ చేతులు మీదగా గొర్లిగోపి జన్మదినం నాడు ప్రారంభించారు."సేవ్ పుడ్ సేవ్ లైఫ్ " అన్నం అని ఎవ్వరు వచ్చినా బోజనం పెట్టి పంపిస్తారు అనేది దీనియొక్క ముఖ్య ఉద్దేశమనీ గోపి యువసేన సభ్యులు తెలిపారు, ఈకార్యక్రమాన్ని అయన గురువారము నాడు పరిశీలించారు.అకలితో వచ్చిన వారికి బోజనం పెట్టి పంపిస్తా మన్నారు. మిగిలిన బోజనాన్ని పారబోయకుండా అ భోజనాన్ని భద్రపరిచి నిరు పేదల అకలి దాహర్తాన్ని తీరుస్తున్నారు.

కరోనా సమయంలో కూడా నిరుపేదలుకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసి మానవత్వం చాటుకున్నారు. గోపిచేసిన సేవలు పట్ల పలువురు హర్షం వ్యక్తంచేసారు. ఈ కార్యక్రమంలో పాలిరెడ్డి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆరిపాక సచివాలయాన్ని సందర్శించిన జేసీ అరుణ్‌బాబు



సబ్బవరం : మండలంలోని ఆరిపాక సచివాలయాన్ని గురువారం జేసీ అరుణ్ బాబు సందర్శించారు.

రికార్డులను తనికీచేసి సంతృప్తి వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఈఓఆర్‌డి సచివాలయ సిబ్బంది సర్పంచ్ పాలిశెట్టి పార్వతి, పాలిశెట్టి సురేష్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



పెద్దాపురం ఆర్య వైశ్య కల్యాణ భవనంలో నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు కార్యక్రమం నిర్వహిస్తున్న జిల్లా జాయింట్ కలెక్టర్ లక్ష్మీశ రెవిన్యూ జె.సి.( హౌసింగ్) ఎ. భార్గవ్ తేజ, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరు దొరబాబు, జగ్గంపేట శాసన సభ్యులు చంటి బాబు సమీక్షలో పాల్గొన్నా ఆర్డిఓ ఎస్.మల్లి బాబు, హౌసింగ్ పిడి. జి.వీరేశ్వర ప్రసాద్, జిల్లా స్థాయి అధికారులు, డివిజన్లో తసీల్ధార్ లు, ఎంపిడివో లు, మున్సిపల్ చైర్మన్లు, మున్సిపల్ కమిషనర్లు, హౌసింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య రామ మందిరానికి వెండి ఇటుక



గాజువాక : అయోధ్య రామ మందిర నిర్మాణానికి భక్తులు సమర్పించిన వెండి ఇటుకకు గాజువాక బీజేపి నేత బొండా యల్లాజీ రావు శ్రీదేవి దంపతుల నివాసంలో గల పూజ గదిలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా....

బీజేపి నేత కరణంరెడ్డి. నరసింగరావు పాల్గొని మాట్లాడుతూ 492 ఏళ్ళ భారతీయుల కలను నెరవేరుస్తూ దేశ ప్రదాని నరేంద్ర మోదీ గత యేడాది ఇదే రోజున అయోధ్య లో నూతన రామ మందిరనిర్మాణానికి భూమి పూజ చేశారని, ఆ ఆలయానికి దేశ వ్యాప్తంగా భక్తులు స్వచ్ఛందంగా నిధులు సమర్పించారని, అందులో భాగంగా భక్తులు ఇచ్చిన వెండి ఇటుకను గురువారం కూర్మన్నపాలెంలో గల రామాలయంలో నాయ కులు రమనరావు, కాద శ్రీను ఆద్వర్యంలో పూజల అనంతరం బొండా యల్లాజీ రావు గృహములో యల్లాజీ రావు శ్రీదేవి దంపతులు భక్తులందరి సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేసారు.

ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ నుండి శ్రీనివాస్ నాయకులు వెన్నా శ్రీరామ మూర్తి, కృష్ణంరాజు, లక్ష్మణరావు, రాజు తదితరులు భక్తులు పాల్గొని జై శ్రీరాం జైజై శ్రీరాం అంటూ నినాదాలు చేశారు.

### గ్రామ సచివాలయాలుకు వచ్చే ప్రజల సమస్యలు తెలుసుకుని

# వాటిని సత్వరమే పరిష్కరించాలి

### - జిల్లా జాయింట్ కలెక్టర్ పి.అరుణ్ బాబు





విశాఖపట్నం : గ్రామ సచివాలయాలుకు వచ్చే ప్రజల సమస్యలు తెలుసుకుని వాటిని సత్వరమే పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి.అరుణ్ బాబు గ్రామ సచివాలయాల సిబ్బందికి సూచించారు. గురువారం ఉదయం వారు సబ్బవరం మండలంలో 3 గ్రామ సచివాలయాలు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు సిబ్బందిని అక్కడకు వచ్చే ప్రజల కిచ్చే సేవలపై ఆరా తీశారు. పదే పదే త్రిప్పుకోరాదని అన్నారు. లబ్దిదారుల అప్ డేటెడ్ లిస్టులను ప్రదర్శించాలన్నారు. ప్రభుత్వ పథకాలపై వారికి అవగాహన కలిగించాలన్నారు. బయో మెట్రిక్ అటెండెన్స్ పరిశీలించారు. ఇంటింటి సర్వే, ఫీవరీ సర్వేలను నిర్వహించాలన్నారు. ఈ పర్యటనలో వారు బంగారుపాలెం, ఆరిపాక, సబ్బవరం (హెచ్‌క్యూఎస్)లోని గ్రామ సచివాలయాలను సందర్శించారు.

## వైయస్ఆర్ జగన్ అన్న కాలనీ పనులను

### పరిశీలించిన సర్పంచ్ సిరపురపు



పరవాడ : మండల కేంద్రమైన పరవాడలో నూతనంగా నిర్మిస్తున్న వైయస్ అర్ జగన్ అన్న కాలనీ పనులును గురువారము పరవాడ సర్పంచ్ సిరపురపు అప్పలనాయుడు పరిశీలించారు. పరవాడ గ్రామంలో ఇళ్లు పట్టాలు పొందిన లబ్ధిదారుల వద్దకు నేరుగా వెళ్లి ఇళ్ల నిర్మాణాల కు సంబంధించిన సమస్యలు ఏమైనా ఉంటే లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. పట్టాల పొందిన ప్రతి ఒక్కరు ఇళ్లు నిర్మించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమములో...

పెందుర్తి నియోజకవర్గ అగ్రిగోల్డ్ బాధితుల బాసట కమిటీ కన్వీనర్ మరియు పి యమ్ సి చైర్మన్ పైల హరీష్ ,చిరికి అక్కునాయుడు, పైల నర్సింగరావు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

### తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో

## టీడీపీ కార్పొరేటర్ల సమావేశం



విశాఖపట్నం : జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్లా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఈ నెల 7 తేదీన జరగబోయే కౌన్సిలింగ్ మీటింగ్ లో 196,197,198, జీవోలు పైన మీటింగ్లో అవలంబించవలసిన అంశాల పైనా చర్చించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రివర్యులు బండారు సత్యనారాయణ గారు,విశాఖ తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు, జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావుగా గంట అప్పలకొండ. గాడు చిన్ని కుమారి లక్ష్మి,మొల్లి హేమలత, గొల్లగాని మంగ వేణి. నొల్లినూకరత్నం, గొల్ల గాని వీర రావు, గోడి విజయలక్ష్మి.సరగడం రాజశేఖర్,పళ్ళ శ్రీనివాస రావు. గంధం శ్రీనివాసరావు. రౌతు శ్రీనివాస రావు. బొండాడ జగన్ జగన్నాథం. బొమ్మిడి రమణ, దాడి వెంకట రమేష్. రాపేటి వరప్రసాద్ కన్నా, బల్లా శ్రీను.పి వి వరాహ నరసింహ, పార్టీ నాయకులు. మొల్లి లక్ష్మణరావు, గోడి నరసింహ చారి. పిల్ల వెంకట రావు, ముక్క కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## అమూల్ జగనన్న పాల వెల్లువ కార్యక్రమం

అచ్యుతాపురం : అమూల్ జగనన్న పాలవెల్లువ కార్యక్రమంలో బాగంగా పాల సేకరణ జరుగుతుందని తహశీల్దార్ రాంబాయి అన్నారు. గురువారం స్థానిక వెలుగు కార్యలయంలో జూమ్ మీటింగ్ ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్ రెడ్డి మహిళల ఆర్థికాభివృద్ధికి డెయిరీ సహకార సంఘాలు ఏర్పాటు చేశారన్నారు. ఈ నెల 7 నుండి 12 వరకు ప్రతి గ్రామంలో పాల ఉత్పత్తిపై సర్వే నిర్వహిస్తారన్నారు. అలాగే ఈ నెల 19 నుండి పాల సేకరణ ప్రారంభిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కృష్ణ, ఎపిఎం పద్మ, డిజిటల్, వెల్ఫేర్ అసిస్టెంట్ లు తదితరులు ఉన్నారు.

## చెత్త పన్ను తొలగించాలని పెంచిన ఇంటి పన్ను తగ్గించాలని కోరుతూ టీడీపీ ఆధ్వర్యంలో నిరసన



భీమునిపట్నం : రాష్ట్ర ప్రభుత్వం విధించిన చెత్త పన్ను తొలగించాలని పెంచిన ఇంటి పన్ను తగ్గించాలని కోరుతూ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి భీమిలి డివిజన్ అధ్యక్షులు గంటా నూకరాజు ఆధ్వర్యం లో గురువారం స్థానిక గంటస్తంభం వద్ద నియోజకవర్గ ఇంచార్జ్ కోరాడ రాజబాబు ముఖ్య అతిథిగా విచ్చేసి నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసలే కరోనా వచ్చి ప్రజలు ఆర్థిక సమస్యలతో విలవిలాడుతున్న సామాన్యులకు ప్రభుత్వం తెచ్చిన "చెత్తపన్ను" జీఓ ప్రజల నెత్తిన గుదిబండలా తయారయిందని చెప్పారు ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టేందుకు నిత్యవసర ధరలు పెంచడం, చమురు ధరలు పెంచడం, ఆస్తిపన్ను పెంచడం ఆయా పరిస్థితుల ప్రభావం బట్టి సామాన్యులపై ఎక్కువ భారం పడకుండా చేస్తుంటాయని ఇది ఎవరు అవునన్నా కాదన్నా తప్పని సరి ప్రజలకు కొంచెం భారమయినప్పటికి అంగీకరించవలసి వస్తుందని అన్నారు. సామాన్యుడు రోజూ తినే కిలో బియ్యం ధర రూపాయి మాత్రమేనని కానీ అదే సామాన్యుడు రోజూ ప్రభుత్వానికి చెల్లించే చెత్త పన్ను 4 రూపాయలని అన్నారు. రాష్ట్ర కార్యదర్శి గంట నూకరాజు మాట్లాడుతూ కుళాయికి నెలకు 75 రూపాయలని కానీ చెత్తకు నెలకు 120 రూపాయలు వసూలు చేయడం ఇదెక్కడి న్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా సామాన్యుడు కట్టే ఇంటిపన్ను కంటే చెత్తపన్ను అధికంగా ఉందని ప్రతీ నెల చెత్తపన్ను చెల్లించని యెడల రేషన్ కార్డు కట్ చేస్తామని, సంక్షేమ పథకాలు కట్ చేస్తామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. చెత్తపన్ను సరైన సమయంలో చెల్లించకపోతే అదనపు రుసుము 15 రూపాయలు చెల్లించాలని సచివాలయం నుండి వత్తిడి తెస్తున్నట్లు సమాచారమని ఇలాంటి వాటికి స్వస్తి పలికి చెత్తపన్ను నుండి మినహాయింపు వచ్చేవిధంగా ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలని అన్నారు. కరోనా విలయతాండవం చేస్తున్న వేళ వివిధ వర్గాల ప్రజలకు ఉపాధి అవకాశాలు లేక విలవిలలాడుతుంటే పన్నులమీద పన్నులతో సామాన్యులకు కంటిమీద కునుకులేకుండా చేస్తున్నారని అన్నారు. అమ్మఒడి, చేయూత, వాహనమిత్ర అని ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న దానికంటే మూడురెట్లు అదనంగా వివిధ రకాలుగా చార్జీలు పెంచి లాగేస్తున్నారని అన్నారు. ఇప్పటికే గ్యాస్, చమురు ధరలు విపరీతంగా పెరిగాయని, నిత్యావసర ధరలు ప్రజలకు అందుబాటులో లేనంతగా ఉన్నాయని వీటన్నిటినీ కంట్రోల్ చేసేవిధంగా ఉండాలని, ఈ రాష్ట్రానికి చెత్తపన్ను నుండి మినహాయింపు ఇవ్వాలని లేనిపక్షంలో ఈ ప్రభుత్వం ప్రజల నుండి తీవ్రమైన వత్తిడిని ఎదుర్కోవలసి వస్తుందని గంటా నూకరాజు అన్నారు. ఈ నిరసన కార్యక్రమం లో భీమిలి పట్నం జోన్ 1 2 3 4 వార్డుల టిడిపి సీనియర్ నాయకులు గాడు అప్పలనాయుడు, మారోజు సత్యవరప్రసాద్, 2,3 వార్డు కార్పొరేటర్లు గాడు చిన్ని కుమారి లక్ష్మి, గంటా అప్పలకొండ, భీమిలి నియోజకవర్గ మహిళా ఇంచార్జ్ బోయి రమాదేవి, 1వ వార్డు అధ్యక్షులు తమ్మిన సూరిబాబు, 2వ వార్డు అధ్యక్షులు బడిగంటం నీలకంఠం, నాయకులు కాసరపు నాగరాజు, పెంటపల్లి యోగీశ్వరరావు, మారోజు సంజీవకుమార్, కనకల అప్పలనాయుడు, కాసరపు ఎల్లాజి, కొక్కిరి అప్పన్న, సంకురుభుక్త జోగారావు, మాజీ కౌన్సిలర్స్ పుక్కళ్ళ లక్ష్మి కుమారి, పిట్టా వెంకటరావు, నాయకులు దంతులూరి సిద్దార్ధ వర్మ, , మద్దిల వెంకట గురుమూర్తి, వియ్యపు పోతురాజు, అల్లిపిల్లి సతీష్, వాసుపల్లి వంశీ, వాడమొదలు రాంబాబు, తాతారావు, దేవుళ్ళు, తదితరులు పాల్గొన్నారు.



పెద్దాపురం మండలం కట్టమూరు గ్రామంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా గర్భిణీ స్త్రీలకు ఆహారపు కిట్లు అందజేస్తున్న రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు



పెద్దాపురం మండలం కట్టమూరు గ్రామం లో రక్షిత మంచినీటి ట్యాంక్ శంకుస్థాపన, తల్లి పాల వారోత్సవాలు కార్యక్రమంలో పాల్గొని ప్రసంగిస్తున్న రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు

## బయోమెట్రిక్‌లో ఏఎన్ఎంలకు వెసులబాటు కల్పించండి

మాకవరపాలెం : సచివాలయాల్లో బయోమెట్రిక్ విధానంలో ఏఎన్ఎంలకు వెసులబాటు కల్పించాలని తామరం ఏఎన్ఎం శ్రీవల్లి జిల్లా జాయింట్ కలెక్టర్ వేణుగోపాలరెడ్డిని కోరారు. తామరం సచివాలయాన్ని జాయింట్ కలెక్టర్ సందర్శించిన సందర్భంగా ఏఎన్ఎం శ్రీవల్లి జేసికి ఏఎన్ఎంల ఇబ్బందులను వివరించారు. సచివాలయంలో ఉదయం బయోమెట్రిక్ వేసిన అనంతరం సబ్ సెంటర్ పరిధిలో ఇతర గ్రామాలకు ఫీల్డ్ పనులకు వెళ్లడం, కోవిడ్ వ్యాక్సిన్ వేసిన అనంతరం వివరాలను తీసుకొని ప్రభుత్వాసుపత్రులకు వెళ్లడం, గర్భిణీలు తనిఖీల అనంతరం సమస్యలు ఉన్నవారిని పిహెచ్‌సికి తీసుకువెళ్లడం, 104 వాహనం వచ్చిన రోజున ఆయా గ్రామాల్లో ఉండి మందులు పంపిణీ చేయడం, వంటి అనేక పనులు ఉంటాయని ఆమె తెలిపారు. ఈ పనులను పూర్తి చేసుకొని సాయంత్రం సచివాలయాల్లో మూడు గంటల నుండి 5 గంటల వరకు ఉండి బయోమెట్రిక్ వేయడానికి సమయం కుదరడం లేదని ఆమె తెలిపారు. తమకు పని చేసే ప్రాంతంలోనే బయోమెట్రిక్ వేసే వెసులబాటు కల్పించాలని ఆమె కోరారు. ఈ విషయంపై స్పందించిన జాయింట్ కలెక్టర్ వేణు గోపాలరెడ్డి కలెక్టర్ దృష్టికి ఏఎన్ఎంల సమస్యను తీసుకువెళ్లనున్నట్లు తెలిపారు.



ఆస్తివిలువ ఆధరాంగా భారీగా పెంచబోతున్న ఆస్థిపన్నును నిరశిస్తూ సిపిఐ(ఎం) 78వార్డు కార్పోరేటర్ డా.బి.గంగారావు చేపట్టిన 24గంటల నిరాహార దీక్ష ఈరోజు ఉదయం 10.30 గంలకు ముగిసింది. సిపిఐ, టిడిపి, జనసేన పార్టీల ఫ్లోర్‌లీడర్లు, తెలుగదేశం పార్లమెంటరీ నాయకులు ఎం.భరత్, వివిధ ప్రజాసంఘాల నాయకులు గంగారావుకు కొబ్బరినీరిచ్చి దీక్షను విరమింపజేశారు.

# గంగవరం లో టీడీపీ నాయకులు పాదయాత్ర



గాజువాక: విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా విశాఖ పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు నిర్వాసితుల గ్రామం గంగవరంలో పాదయాత్రలో భాగంగా తెలుగుదేశం పార్టీ విశాఖ ఎంపీగా పోటీ చేసిన భరత్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశాఖ ఉక్కు ను ఎట్టి పరిస్థితుల్లో ప్రైవేటీకరణ కానివ్వమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కు తీసుకునే వరకు పోరాటం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమమునకు 85వ వార్డు నుండి నాయకులు విశాఖ పార్లమెంటరీ సెక్రటరీ గంతుకోరు అప్పారావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కర్రి దశేంద్ర, విశాఖ పార్లమెంటరీ బీసీ సెల్ నాయకులు ఈగల పోలి నాయుడు , అధికార ప్రతినిధి కసిపల్లి శ్రీనివాసరావు , పెద్ది నాయుడు పాలెం నాయకులు ఉరుకూటి , అప్పల రాజు, తదితరులు పాల్గొన్నారు.

# సింహాద్రినాథుని సేవలో డీసీపీ గౌతమి శాలి





సింహాచలం : శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామివారిని విశాఖపట్నం లా అండ్ ఆర్డర్ డీసీపీ గౌతమి శాలి ఐపీఎస్ దర్శించుకున్నారు. ఆమెకు ఆలయ అధికారులు, ట్రస్టుబోర్డు సభ్యుడు దినేష్ రాజు స్వాగతం పలికి దర్శనభాగ్యం, వేద ఆశీర్వాదం అందించారు. ఇటీవలే సంపెంగ తైలాలతో శుభ్రపరిచిన నరసింహ అవతారాలు, శిల్పకళలను పరిశీలించి.అంతర్జాతీయ హెరిటేజ్ సైట్ స్టేటస్ కోసం ప్రయత్నించాలని సూచించారు. ఇప్పటికే ఆ ప్రయత్నాలు ప్రారంభమయ్యాయని ఆమెకు వివరించడం జరిగింది. శిల్పకళ అద్భుతంగా ఉందని గౌతమిశాలి అభిప్రాయపడ్డారు. అనంతరం కళ్యాణ మండపాన్ని సందర్శించి.. ఆర్జిత సేవల గురించి తెలుసుకున్నారు.

# తల్లి పాలతోనే చిన్నారికి సంపుర్ణ ఆరోగ్యం

## ఐసీడీఎస్ అర్బన్-1 సీడీపీఓ రమణకుమారి...



కంచరపాలెం : అప్పుడే పుట్టిన శిశువుకు తల్లి ముర్రుపాలు అందించడం ద్వారనే చిన్నారులకి సంపుర్ణ ఆరోగ్యం చేకురుతుందని ఐసీడీఎస్ అర్బన్ - 1 సీడీపీఓ రమణకుమారి పేర్కొన్నారు. ఈ మేరకు జీవీఎంసీ 47 వ వార్డు పరిధి జై.ప్రకాష్ నగర్ అంగన్వాడీ కేంద్రంలో గురువారం నిర్వహించిన తల్లి పాల వారోత్సవాల్లో ఆమే పాల్గొన్నారు . తల్లిపాల ప్రాముఖ్యత గురించి గర్భిణి , బాలింతలకు వివరించారు . ఈసందర్భంగా సీడీపీఓ రమణకుమారి మాట్లడుతూ " డబ్బా పాలు వద్దు - తల్లి పాలే ముద్దు "అనే నినాదంతో ప్రతి మహిళకి అవగహన కల్పించేందుకు తల్లి పాల వారోత్సవాలు నిర్వహిస్తున్నమన్నారు. ప్రకృతి సిద్ధంగా లభించే పాలు బిడ్డకు ఎంతో మేలు చేస్తాయని పుట్టిన గంటలోగా బిడ్డకు పట్టే ముర్రుపాలు ఎంతో విశిష్టత కలిగి ఉంటాయని లేత పసుపుపచ్చ రంగుతో కూడిన పాలను ఇవ్వడం వల్ల పసికందు మెదడు చురుకుగా పనిచేయడంతో పాటుగా జ్ఞాపకశక్తి పెరుగుతుందన్నారు. గుండె, చర్మ సంబంధ వ్యాధులు, ఉబ్బసం, ఆస్తమా, బీపీ, షుగర్ ఇతర వ్యాధులు రాకుండా కాపాడుతాయని దానితో పాటుగా రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు . ఆరు నెలలపాటు రోజూ బిడ్డకు 12 సార్లు తల్లి పాలు తాగించడం ద్వార స్థూలకాయం వచ్చే అవకాశాలు తక్కువ గా వుంటాయన్నారు. అదేవిదంగా బిడ్డను ప్రసవించిన అనంతరం ముర్రుపాలు పట్టించడం ద్వారా తల్లీబిడ్డలు ఆరోగ్యంగా వుంటారని తల్లిపాలతో బిడ్డకు రోగ నిరోధక శక్తి పెరగడంతో పాటుగా తల్లికి కూడా ఇన్‌ఫెక్షన్లు సోకవన్నారు. అలాగే తల్లికి రక్తస్రావం, రొమ్ము క్యాన్సర్ వంటివి రావని తల్లి పాలు పట్టించడంతో బిడ్డ మెదడు చురుగ్గా పని చేస్తుందని ఇందుకోసమే బిడ్డకు తల్లి పాలు పట్టించాలని సూచించారు. ప్రస్తుతం కరోనా వ్యాప్తి నేపథ్యంలో జాగ్రత్తలు పాటిస్తూ పాలు ఎలా పట్టాలో బాలింతలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ కంటి పాము కామేశ్వరి, ఐసీడీఎస్ అర్బన్ - 1 సెక్టర్ -2 సూపర్ వైజర్ మానస, గ్రామ అద్యక్షులు దుర్గా, అంగన్వాడీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పెద్ద సంక్యలో స్థానిక మహిళలు పాల్గొన్నారు.



## సర్పంచ్‌లకు శిక్షణ

కొయ్యూరు : నర్సీపట్నం మండలం ధర్మసాగరం స్టార్ హోమ్స్‌లో జరుగుతున్న సర్పంచుల శిక్షణ తరగతులకు కొయ్యూరు మండలం సర్పంచులతో, మండల వైసిపి అధ్యక్షులు జల్లి బాబులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జల్లిబాబులు మాట్లా డుతూ సర్పంచ్‌లకు ఈ శిక్షణ ఎంతో దోహదపడుతుందన్నారు. ఈ శిక్షణలో తెలుసుకున్న అంశాల బట్టి సర్పంచ్‌లు పంచాయతీల అభివృద్ధికి కృషి చేయాలన్నారు.

## నారుమడుల పరిశీలన



మాకవరపాలెం : మాకవరపాలెం మండలం బూరుగుపాలెం గ్రామంలో వరినారుమడులను మండల వ్యవసాయాధికారి, విస్తరణాధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులు సందర్శించారు. నారుమడులకు వర్షాభావ పరిస్థితులు ఏర్పడటం వలన కారుమడులపై పొడ తెగుళ్లు ఆశించాయని గుర్తించారు. పొడతెగులున నివారణ కాంటాఫ్ ప్లస్ 2112/ ఒక లీటరు నీరు చొప్పున కలిపి పిచికారీ చేయాలన్నారు. దీంతో పాటు మోనోక్రోటోపాక్ మందును 1 లీటరు నీటిని 1.5ఎంఎల్ కలిపి నారుమడులకు పిచికారీ చేయాలన్నారు. వరినారుమడులు వర్షాలు లేక ఎండిపోవుట నివారణకు మల్టి కెమిక్చర్ 13.0.45 ఎరువును 10 లీటర్ల నీటికి 100 గ్రాముల చొప్పున కలిపి పిచికారీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి చిరంజీవి పాల్గొన్నారు.

## మనిషి మనుగడకు చెట్లు పెంచడం ఎంతో అవసరం

### మజ్జి అప్పారావు, సర్పంచ్ -చిలకలగెడ్డ

అనంతగిరి : మండలంలో గల చిలకల గెడ్డ పంచాయతీ లో జి టి డబ్ల్యూ పాఠశాలలో ఈరోజు72వ,వనమహోత్సవ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, మజ్జి అప్పారావు ముఖ్యఅతిథిగా పాల్గొని వనమహోత్సవం గొప్పదనం గురించి తెలిపారు పచ్చని చెట్లు ప్రజల ఆరోగ్యానికి జీవన వికాసానికి ఎంతో తోడ్పడుతున్నాయని పచ్చని చెట్లు లేక పర్యావరణం దెబ్బతింటుందని ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటాలని పచ్చని పుడమిని భావితరాలకు అందిద్దామని ఆయన పిలుపునిచ్చారు విరివిగా మొక్కలు నాటడం వలన ఎంతో ఉపయోగం ఉందని ప్రతి ఇంటి దగ్గర ఒక మొక్కను నాటాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో....

అనంతగిరి రేంజ్ ఆఫీసర్ సిహెచ్ దుర్గాప్రసాద్ రావు సెక్షన్ ఫారెస్ట్ అధికారులు సత్యం, సీతారామ్, స్వర్ణలత, రవికుమార్ పి డి, వీఆర్వో పటాసి శంకర్రావు మరియు అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# సిపిఎస్ (కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకము)

## వెంటనే రద్దు చేయాలి



భీమునిపట్నం : ఏపీసిపిఎస్ఈఏ రాష్ట్ర కార్యవర్గం పిలుపుమేరకు మునిసిపల్ హై స్కూల్ ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలతో హాజరయ్యారు సిపిఎస్ (కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకము) వెంటనే రద్దు చేయాలని పాత పెన్షన్ విధానాన్ని వెంటనే అమలు పరచాలని ఉద్యోగులు కోరారు.రెండు లక్షల మంది ఉద్యోగులు పాత పెన్షన్ విధానాన్ని అమలు పరచాలని కోరారు.

ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా ఏపీ సిపిఎస్ ఈ ఏ మహిళా అధ్యక్షురాలు మానా పురపు రమాదేవి, జిల్లా అదనపు కార్య దర్శి మరగడ రామకృష్ణ మరియు ఉపాధ్యా యులు వెంకట్రావు, లక్ష్మి పాల్గొన్నారు.

## ఆటోలో తరలిస్తున్న 80కేజీల గంజాయి పట్టివేత

### ఒకరు అరెస్టు



గొలుగొండ : ఆటోలో అక్రమంగా తరలిస్తున్న 80 కేజీల గంజాయిని ఎస్ఇబి పోలీసులు పట్టుకున్నారు.

గురువారం ఉదయం ఎఇఎస్ సూచనల మేరకు గొలుగొండ మండలం పాకలపాడు వద్ద వాహన తనిఖీలు చేస్తుండగా లోతుగెడ్డ జంక్షన్ నుంచి నర్సీపట్నం వైపు ఆటోలో అక్రమంగా తరలిస్తున్న గంజాయిని పట్టుకున్నామని తెలిపారు.

గంజాయితో ప్రమేయం ఉన్న ఒక వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎస్ఇబి సిఐ రాజారావు తెలిపారు.

## జీవో నెంబర్ 196 197 198 ని రద్దు చేయాలని ఐద్వా ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం

విశాఖపట్నం : 28 వ వార్డు ఐద్వా కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 196, 197, 198 జీవోలను రద్దు చేయాలని కోరుతూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఐద్వా నాయకులు వరలక్ష్మి మాట్లాడుతూ ఇప్పటికే చెత్త పై 120 రూపాయలు పన్నులు వేసి కట్టకపోతే ప్రభుత్వ పథకాలు ఆపు చేస్తామని చెప్పి వాలంటీర్లతో బెదిరించే కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందని దీనికితోడు ఆస్తి విలువ ఆధారంగా ఆస్తిపన్ను పెంచడం ఇంట్లో ఉపయోగించే కమోడ్ ఒక ఇంటికి 40 రూపాయల చొప్పున పన్ను వేయడం అలాగే మంచినీటికి, మురుగునీటికి కూడా మీటర్లు బిగించి బిల్లులు వేసే ప్రయత్నం చేయడం ప్రజలను మోసం చేయడమేనని అన్నారు.

# అణుశక్తి రంగంలో వినూత్న సంస్కరణలకు శ్రీకారం

## రాజ్యసభలో విజయసాయి రెడ్డి ప్రశ్నకు మంత్రి జవాబు

న్యూఢిల్లీ : ప్రజా సంక్షేమానికి వినియోగించే సంకల్పంతో అణు శక్తి రంగంలో ప్రభుత్వం అనేక వినూత్న సంస్కరణలకు శ్రీకారం చుట్టినట్లు ప్రధాన మంత్రి కార్యాలయం సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు. ప్రధాన మంత్రి 20 లక్షల కోట్ల ప్యాకేజీలో భాగంగా అణు శక్తి రంగంలో ఆర్థిక మంత్రి ప్రతిపాదించిన సంస్కరణల గురించి గురువారం రాజ్యసభలో వైఎస్సార్సీపీ సభ్యులు వి.విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ మంత్రి ఈ విషయం చెప్పారు. క్యాన్సర్‌తోపాటు ఇతర రోగాలకు చికిత్సను ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు మెడికల్ ఐసోటోప్స్ ఉత్పాదన కోసం పీపీపీల పద్దతిలో రీసెర్చి రియాక్టర్లను నెలకొల్పడం సంస్కరణలో భాగంగా చేపట్టినట్లు మంత్రి తెలిపారు. అలాగే ఇర్రేడియేషన్ సాంకేతిక పరిజ్ఞానంతో ఆహార పదార్థాలు పాడవకుండా పరిరక్షించేందుకు పీపీపీ పద్దతిలో అందుకు తగిన సదుపాయాల కల్పన జరుగుతోంది. అణు శక్తి రంగంలో రీసెర్చి, టెక్ ఎంట్రప్రెన్యూర్స్ మధ్య గట్టి సంబంధ బాంధవ్యాలను నెలకొల్పి స్టార్టప్ ఎకో సిస్టమ్‌ను అభివృద్ధి చేయడం జరుగుతంది. గడ్డల్లో మొలకల నిరోధానికి, తృణ ధాన్యాలు, కాయ ధాన్యాలు పురుగు పట్టకుండా నిరోధించేందుకు గామా ఇర్రేడియేషన్ సాంకేతిక పరిజ్ఞానాన్ని విరివిగా అందుబాటులోకి తీసుకువస్తున్నాం. తద్వారా ఆహార పదార్థాలు పాడవకుండా సుదీర్ఘకాలం మన్నుతాయి. ఈ టెక్నాలజీని ఇప్పటికే అనేక ప్రైవేట్ సంస్థలకు అందుబాటులోకి తీసుకువచ్చాం. దేశ వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ రంగంలో 26 గామా రేడియేషన్ ప్రాసెసింగ్ ప్లాంట్‌లు పని చేస్తున్నట్లు మంత్రి వివరించారు. ఇర్రేడియేషన్ సదుపాయాలను పీపీపీ పద్దతిలో నెలకొల్పడం ద్వారా దిగుబడి అనంతరం వ్యవసాయోత్పత్తుల నిల్వలో జరిగే అపార నష్టాన్ని నివారించగలమని మంత్రి తెలిపారు.

### మిడ్ డే మీల్ పథకం కింద ఏపీలో 19వేల కిచెన్లు రెడీ

మధ్యాహ్న భోజన పథకం (మిడ్ డే మీల్) కింద ఆంధ్రప్రదేశ్‌లో 19 వేల కిచెన్ కమ్ స్టోర్స్ నిర్మాణం పూర్తయినట్లు విద్యా శాఖ మంత్రి శ్రీ ధర్మేంద్ర ప్రధాన్ తెలిపారు. రాజ్యసభలో విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ ఈ పథకం కింద కిచెన్ కమ్ స్టోర్ నిర్మాణానికి అయ్యే ఖర్చును కేంద్ర ప్రభుత్వమే భరిస్తుందని చెప్పారు. 2006-07 నుంచి 2019-20 మధ్య కాలంలో కేంద్ర ఆంధ్రప్రదేశ్‌కు 44,316 కిచెన్ కమ్ స్టోర్‌లను మంజూరు చేసింది. ఒక్క కిచెన్ కమ్ స్టోర్ నిర్మాణానికి 60 వేల రూపాయల చొప్పున కేంద్ర ప్రభుత్వం చెల్లిస్తుంది. ఈ మొత్తం ఏమూలకు సరిపోవడం లేదంటూ ఆంధ్రప్రదేశ్‌తో సహా అనేక రాష్ట్రాలు వీటి నిర్మాణానికి ఆసక్తి చూపకపోవడంతో 2009 డిసెంబర్ నుంచి కిచెన్ కమ్ స్టోర్స్ నిర్మాణ వ్యయాన్ని సవరించడం జరిగింది. యూనిట్ నిర్మాణానికి అయ్యే ఖర్చుకు బదులుగా వాటిని నిర్మించే ప్లింత్ ఏరియాను బట్టి చెల్లించడానికి కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది. సవరించిన నిబంధనలకు అనుగుణంగా త్వరితగతిన కిచెన్ కమ్ స్టోర్స్‌ను నిర్మించాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వానికి సూచించడం జరిగింది. ఇప్పటి వరకు నిర్మించినవి కాకుండా కొత్తగా చేపట్టే వాటిని నాడు-నేడు కార్యక్రమంలో భాగంగా సొంత నిధులతో నిర్మిస్తామని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం తెలిపినట్లు మంత్రి చెప్పారు.



# జయహో హాకీ ఇండియా..



అఖండ భారతావని మురిసిపోయింది. అశేష ప్రజానీకం ఉప్పొంగి పోయింది. 130ంకోట్ల భారతీయుల హృదయాలు పులకించిపోయాయి. సరికొత్త చరిత్ర ఆవిష్కృతమైంది. టోక్యో నడిబొడ్డున త్రివర్ణ పతాకం రెపరెలాడింది. చెక్‌దే ఇండియా నినాదాలు మార్మోగాయి. ఇక హాకీ ఇండియాకు పునర్వైభవం రానుంది. 4 దశాబ్దాల తర్వాత స్వర్ణోదయానికి అడుగులు పడ్డాయి. ఎన్నాళ్లో కన్న కలలు నిజమైన వేళ ఇది. ఎన్నేళ్లో వేచిన హృదయాలకు తీపి కబురు ఇది. ఒలింపిక్స్‌లో పతకాల కరవు తీరుస్తూ 'మన్'ప్రీత్ సేన ఆవిష్కరించిన మహాద్భుతం ఇది.. నిజం చెప్పాలంటే ఒలింపిక్స్ పసడి పతక పోరులోనైనా ఇంత ఉత్కంఠ ఉండదేమో? ఎన్ని సూపర్ ఓవర్లు చూస్తే ఇంత టెన్షన్ అనుభవిస్తాం? క్రికెట్లో ఎన్ని సిక్సర్లు బాదితే ఇంతటి మజా వస్తుంది? ఆఖరి బంతికి సిక్సర్ కొట్టి గెలిస్తే ఎంత ఖుషీ అవుతామో అంతకు మించి ఉత్కంఠభరితమైన విజయం అందించింది మన్‌ప్రీత్ సేన. ఆఖరి క్వార్టర్లో నిమిషాలు గడిచే కొద్దీ.. సెకన్లు ముగిసే కొద్దీ.. కంటిరెప్పలు సైతం వాల్చలేనంతటి నర్వస్‌నెస్.. చివరి ఆరు సెకన్లలో ప్రత్యర్థికి పెనాల్టీ కార్నర్.. ఆ అవకాశం చేజార్చుకుంటే 41 ఏళ్ల కల కలగానే ఉండిపోతుంది. ఆశలన్నీ చెదిరిపోతాయి. సరికొత్త చరిత్రకు అంకురార్పణ ఆగిపోతుంది. అందుకే ఇది పసిడి పోరును మించిన పోరాటం.

**సాహో.. హాకీ ఇండియా!! సాహో మన్‌ప్రీత్ సేన!! సాహో భారత్!!**

పసిడి పతకాన్ని తలదన్నేలా జరిగిన పోరులో హాకీ ఇండియా దుమ్మురేపింది. నరాలు మెలిపెట్టే ఉత్కంఠను అధిగమించింది. పునర్వైభవమే లక్ష్యంగా ఆడిన పోరులో అద్భుత విజయం సాధించింది. 41 ఏళ్ల తర్వాత ఒలింపిక్స్‌లో దేశానికి పతకం అందించింది. జర్మనీతో జరిగిన కాంస్య పోరులో చిరస్మరణీయ విజయం అందుకుంది. బలమైన ప్రత్యర్థిని 5-4 తేడాతో ఓడించింది. నవ చరిత్రకు నాంది పలికింది. టీమ్‌ఇండియా నుంచి సిమ్రన్ జీత్ సింగ్ (17, 34 ని), హార్దిక్ సింగ్ (27ని), హర్మన్‌ప్రీత్ సింగ్ (29ని), రూపిందర్ పాల్ సింగ్ (31ని) గోల్స్ చేశారు. జర్మనీలో టిముర్ ఒరుజ్ (2ని), నిక్లాస్ వెలెన్ (24ని), బెనెడిక్ట్ ఫర్క్ (25ని), లుకాస్ విండ్‌ఫెదెర్ (48ని) రాణించారు.

# బాక్సింగ్ క్రీడాకారులను అభినందించిన నగర మేయర్



విశాఖపట్నం :- మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి గురువారం స్వర్ణ భారతి స్టేడియంలో ఎనిమిది మంది బాక్సింగ్ విజేతలకు మెడల్స్ అందజేసి వారిని అభినందించారు. జూలై 25వ తేదీ నుండి 31వ తేదీ వరకు హర్యానా రాష్ట్రంలోని సోనీపుట్ లో జరిగిన సీనియర్ మరియు జూనియర్ నేషనల్ బాక్సింగ్ పోటీల్లో ఎనిమిది మంది విజయం సాధించి, మన జిల్లాకే కాకుండా, మన రాష్ట్రానికి కూడా మంచి పేరు ప్రఖ్యాతులు తెచ్చారని మేయర్ కొనియాడారు. ఈ నెల 15వ తేదీ నుండి 17వ తేదీ వరకు కలకత్తాలో జరగబోయే "చెస్ బాక్సింగ్" పోటీల్లో ఇరవై మంది బాల బాలికలు వెళుతున్న సందర్భంగా వారిని విజేతలుగా తిరిగి రావాలని మేయర్ ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ బాక్సింగ్ ప్రెసిడెంట్ పి.రామకృష్ణారెడ్డి, విశాఖ జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ కార్యదర్శి బి. అప్పల రెడ్డి, ద్రోణాచార్య అవార్డు గ్రహీత వెంకటేశ్వరరావు, నేషనల్ బాక్సింగ్ కోచ్ ఎన్. ఉష, 24వ వార్డు కార్పొరేటర్ సాడి పద్మావతి, ఇతర బాక్సింగ్ కోచ్ లు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సొంత ఇంటి కలల సాకారం చేయడమే సిఎం లక్ష్యం

## పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు



విశాఖపట్నం : రాష్ట్రంలో పేదలకు ఇళ్లు నిర్మించి సొంత ఇంటి కలలను సాకారం చేయడమే రాష్ట్ర ముఖ్యమంత్రి వై . ఎస్. జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని పర్యాటక శాఖ మంత్రి ముత్తం శెట్టి శ్రీనివాసరావు అన్నారు. గురువారం జిల్లా పరిషత్ సమావేశమందిరంలో విశాఖ రెవెన్యూ డివిజన్ పరిధిలో నవరత్నాలు, పేదలకు ఇళ్ల నిర్మాణాలపై అధికారులు,, ప్రజా ప్రతినిధులతో చర్చించారు. విశాఖ సౌత్, భీమిలి, పెందుర్తి,నియోజక వర్గాలు జి.వి.ఎం.సి పరిధిలోని గృహనిర్మాణాలకు ఎదురవుతున్న సమస్యలను స్థానిక శాసన సభ్యులు వాసుపల్లి గణేష్, పెందుర్తి శాసన సభ్యులు అదీప్ రాజ్, గాజువాక ఎం .ఎల్ .ఎ తిప్పల నాగిరెడ్డి మంత్రి దృష్టికి తీసుకుని వచ్చి పరిష్కరించాలని కోరారు. అనంతరం మంత్రి విలేఖరులతో మాట్లాడుతూ ఫేజ్-1 లో మంజూరైన ఇళ్లు 2022 జూన్ నాటికి పూర్తి చేయాలన్నారు ఫేజ్- 1, ఫేజ్-2లలో 956 లేఅవుట్లు వేసి 58 వేల 56 మంది లబ్ధిదారులకు ఇళ్లు మంజూరు చేసామని పేర్కొన్నారు. జి.వి.ఎం .సి పరిధిలో 1లక్ష 58వేల ఇళ్లు కోర్టు కేసుల వలన పెండింగ్ లో ఉన్నాయన్నారు. జిల్లాలో 39 వేల ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించారన్నారు. ప్రతి ఇంటికి రూ. 1లక్ష 80వేలు ప్రభుత్వం అందిస్తోందన్నారు. లబ్ధిదారులకు ఉచితంగా ఇసుక అందిస్తామన్నారు. అదే విదంగా 93 బస్తాల సిమ్మెంటు రాయితీ పై సరఫరా చేస్తామన్నారు. ప్రజా ప్రతినిధులు తన దృష్టికి తెచ్చిన సమస్యలు పరిష్కరిస్తామన్నారు. ఈ జాయింట్ కలెక్టర్ ఎం .వేణుగోపాల రెడ్డి, హౌసింగ్ జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, ఆర్ . డి.ఓ పెంచల కిషోర్, హౌసింగ్ పి.డి శ్రీనివాసరావు, ఎ పి విద్య సంక్షేమ మౌలిక సదుపాయాల అబివృద్ధి సంస్థ చైర్మన్ మళ్ల విజయ ప్రసాద్, వి .ఎం.ఆర్ .డి .ఎ చైర్ పర్సన్ వి.విజయ నిర్మల, విడిజన్ పరిధిలోని తాహశీల్దారులు, ఎం పి డి ఓ లు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలం దేవస్థానంలో ఏసీబీ అధికారుల తనిఖీలు

కర్నూలు : శ్రీశైలం దేవస్థానంలో ఏసీబీ అధికారులు తనిఖీలు నిర్వహించారు. గతంతో జరిగిన అవకతవకలపై గురువారం రికార్డులను పరిశీలించారు. ఏసీబీ డీఎస్పీ శివన్నారాయణస్వామి ఆధ్వర్యంలో సోదాలు జరిగాయి. ఏసీబీ అధికారులు టోల్‌గేట్, దర్శన టిక్కెట్ కౌంటర్, డొనేషన్ కౌంటర్‌లలో రికార్డుల పునఃపరిశీలన చేశారు.

# జివిఎంసి స్థాయి సంఘంలో 3 అంశాలు ఆమోదం





విశాఖపట్నం :- మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ స్థాయి సంఘ సమావేశం గురువారం జివిఎంసి స్థాయి సంఘ సమావేశ మందిరం నందు నగర మేయర్ మరియు స్థాయి సంఘం చైర్మెన్ గొలగాని హరి వెంకట కుమారి ఆధ్వర్యంలో మొదటి సమావేశం జరిగింది.

అజెండాలో మొదటి మూడు అంశాలు స్థాయి సంఘ సమావేశంలో ఆమోదం పొందగా, నాలుగవ అంశము వాయిదా వేయడమైనదని, 5వ అంశమును తిరస్కరించబడినదని తెలియపరచడమైనది.

ఈ సమావేశంనకు జివిఎంసి కమిషనర్ డా. జి. సృజన, అదనపు కమిషనర్లు ఎ. వి. రమణి,డా. వి. సన్యాసి రావు, డి.సి.ఆర్. నల్లనయ్య, డి.ఇ.ఒ. శ్రీనివాస్, కార్యదర్శి లావణ్య ఇతర అధికారులు పాల్గొన్నారు.

# 25 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యను సీఎం జగన్ పరిష్కరించారు

## మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



అమరావతి : 25 ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న ప్రమోషన్ సమస్యను సీఎం జగన్ పరిష్కరించారని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గుర్తుచేశారు. గురువారం సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. '' 315 మంది ఎంపీడీవోలకు 25 ఏళ్ళు ప్రమోషన్ లు లేవు. దీని వలన 18,500 మంది పంచాయతీ రాజ్ ఉద్యోగులకు ప్రమోషన్‌లు రాలేదు. ఇప్పుడు ఉద్యోగులకు న్యాయం చేయాలని సీఎం జగన్ భావించారు. ప్రమోషన్‌ల సమస్యలన్నీ పరిష్కరించాం. 255 మందికి 12 క్యాడర్‌ల వారికి ప్రమోషన్‌లే ఇచ్చాం.బయట శాఖల నుంచి ఇప్పుడు అధికారులను తీసుకుంటున్నాం. కానీ ఇప్పుడు వీళ్ళకి అవకాశం ఇచ్చే పరిస్థితి వచ్చింది. ఈ నిర్ణయం రాష్ట్రంలో ఎవరు తీసుకోలేకపోయారు. సీఎం జగన్ ఉద్యోగులకు అన్ని విషయాల్లోనూ న్యాయం చేస్తారన్న నమ్మకం ఉద్యోగుల్లో కలిగింది. పంచాయితీరాజ్ శాఖలో ఇదొక చరిత్రగా నిలుస్తుంది. ఎంపీడీవోలందరికి ప్రమోషన్ లు వస్తాయి. గిరిజ శంకర్, కమిషనర్ ఎంపిడివోలు అభివృద్ధి లో చాలా కీలకం. ఇప్పుడు పంచాయతీ రాజ్ వ్యవస్థ బలోపేతం అవుతుంది .. కానీ ఇప్పుడు వీళ్ళకి అవకాశం ఇచ్చే పరిస్థితి వచ్చింది. అమర్ రాజాపై మేం ఎలాంటి రాజకీయం చెయ్యలేదు. అది వెళ్లిపోవాలని మేం కోరుకోలేదు. కానీ అమర్ రాజా నిబంధనలకు లోబడి పనిచేయాలి. చిత్తూరు జిల్లాలో 4,5 వేల ఎకరాలు భూములు తీసుకున్నారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ నివేదికలు ఆధారంగా వెళ్లాలి. వాళ్ళు హైకోర్టుకి కూడా వెళ్లారు.'' అని పేర్కొన్నారు.

# ఏపీలో కొత్తగా 2,145 కేసులు.. 24 మరణాలు

అమరావతి: ఏపీలో కరోనా వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో 82,297 నమూనాలను పరీక్షించగా 2,145 మందికి పాజిటివ్‌గా తేలింది. దీంతో ఇప్పటి వరకు నమోదైన కేసుల సంఖ్య 19,76,141కి చేరింది. తాజగా 24 మంది ప్రాణాలు కోల్పోగా మొత్తం మృతుల సంఖ్య 13,468కి పెరిగింది. ఈ మేరకు ఆరోగ్యశాఖ బులిటెన్ విడుదల చేసింది. మరోవైపు 2,003 మంది బాధితులు కరోనా నుంచి కోలుకున్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 20,302 యాక్టివ్ కేసులు ఉన్నట్లు రాష్ట్ర ప్రభుత్వం బులిటెన్‌లో పేర్కొంది. ప్రకాశం జిల్లాలో ఐదుగురు, చిత్తూరు, కృష్ణ జిల్లాల్లో నలుగురు, కడప, పశ్చిమగోదావరిలో ముగ్గురు, తూర్పుగోదావరి జిల్లాలో ఇద్దరు, అనంతపురం, గుంటూరు జిల్లాల్లో ఇద్దరు, విశాఖపట్నంలో ఒకరు చొప్పున ప్రాణాలు కోల్పోయారు.

# ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ విజయవంతం గావించాలి

## జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లిఖార్జున



విశాఖపట్నం : జిల్లాలో నిర్వహించనున్న ఆర్మీ రిక్రూట్ మెంట్ ర్యాలీని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లిఖార్జున అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశమందిరం లో కల్నల్ భూపేంద్ర సింగ్ తో కలిసి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆరు జిల్లాలకు అనగా శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణా జిల్లాల అభ్యర్థులకు ఆర్మీ రిక్రూట్ మెంట్ ర్యాలీ విశాఖపట్నంలో జరుగుతుందన్నారు. ఈ ర్యాలీ ఆగష్టు 16 నుండి ఆగష్టు 31 వరకు 16 రోజుల పాటు ఇందిర ప్రియదర్శినీ స్టేడియంలో జరుగుతుందన్నారు.

ఈ ఆర్మీ రిక్రూట్ మెంట్ ర్యాలీకి అవసరమైన ఏర్పాట్లను ,, ఎటువంటి లోటు పాట్లు లేకుండా , సంబంధిత శాఖలు 13వ తేదీ నాటికి పూర్తి గావించాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టరు రోడ్లు, భవనాలు, ఎ పి ఇ పి డి సి ఎల్ , జి వి ఎం సి, వైద్య ఆరోగ్య శాఖ, పోలీసు, రవాణా, రెవెన్యూ, ఫైర్ తదితర శాఖల అధికారులను వారు చేయవలసిన ఏర్పాట్ల పై చర్చించి, ఆదేశాల ను జారీచేశారు. ఈ ర్యాలీ సమయంలో కోవిడ్ నిబంధనలు తప్పక పాటించాలని సూచించారు. అభ్యర్థులు మాస్కులతో రావాలని సూచించాలన్నారు. అంతకు ముందు కల్నల్ భూపేందర్ సింగ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఏర్పాట్లను వివరించారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS ., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com